మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను


Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, బుధవారం 03-06-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 230 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కరోనా సవాళ్లు తాత్కాలికమే

● ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి సంకల్పం, సమ్మిళితత్వం, పెట్టుబడి, మౌలిక సదుపాయాలు, నవకల్పనలు కీలకమైనవి

● కోవిడ్-19 నుంచి కోలుకునేందుకు కార్యాచరణ

### సీఐఐ 125వ వార్షికోత్సవంలో : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత పారిశ్రామిక మండలుల సమాఖ్య (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ - సిఐఐ) 125 వ వార్షిక సదస్సు లో ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సంవత్సరం వార్షిక సదస్సు అంశం, " నూతన ప్రపంచంకోసం భారతదేశ నిర్మాణం : జీవితాలు, జీవనోపాధి, ప్రగతి" ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కరోనా కారణంగా ఇలాంటి ఆన్‌లైన్ సదస్సులు సాధారణమైపోయాయని అన్నారు.ప్రతి క్లిష్ట పరిస్థితిని అధిగ మించేందుకు ఒక మార్గాన్ని అన్వేషించడం మానవాళికి ఉన్న ఒక గొప్ప బలమని కూడా ఆయన అన్నారు. " ఒకవైపు వైరస్‌పై పోరాటానికి కఠిన చర్యలు తీసుకొంటూ దేశప్రజల ప్రాణాలు కాపాడాలి. మరోవైపు ఆర్థికవ్యవస్థకు స్థిరత్వం తెచ్చి దానిని వేగవంతం చేయాలి "అని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం వార్షిక సదస్సు థీమ్ గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, వృద్ధిని తిరిగి వెనక్కు తెచ్చేందుకు చర్చను ప్రారంభించడం పై భారత పరిశ్రమలను ప్రధానమంత్రి ప్రశంసించారు. పరిశ్రమవర్గాలు

తరువాయి 2లో..

## టాప్-5లో సీఎం జగన్

న్యూఢిల్లీ : చాయ్‌వాలాగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనతికాలంలో దేశంలో అత్యంత ప్రజాదారణ నేతగా ఎదిగారు. మూడుసార్లు గుజరాత్ ముఖ్య మంత్రిగా పనిచేసిన అనుభవంతో జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టిన మోదీ.. బీజేపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంపూర్ణ మెజార్టీతో కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తొలి ఐదేళ్ల పాలనాకాలంలో తనదైన ముద్రవేసుకున్న ప్రధాని.. వందేళ్ల చరిత్రగల పార్టీని కోలుకోలేని దెబ్బతీసి రెండోసారి అధికారంలోకి వచ్చారు. ఈ క్రమంలోనే రెండోసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి మే 29 నాటికి తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సర్వే సంస్థ సీ ఓటర్ ఓ సర్వేను నిర్వహించింది. ప్రధానమంత్రితో పాటు ముఖ్యమంత్రులప్రజాదారణపై ఓ నివేదికను విడుదల చేసింది. ఆరేళ్ల కాలంలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలతో దూసుకుపోతున్న ప్రధాని మోదీకి దేశ వ్యాప్తంగా 65శాతం ప్రజలు మద్దతు లభించిందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా రెండోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దూసుడైన నిర్ణయాలతో ప్రజల దృష్టిని మోదీ ఆకర్శించారని తెలిపింది. మోదీ పనితీరుపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని సర్వేలో వెల్లడించింది.


**టాప్-5 లో సీఎం జగన్**

ఇక ముఖ్యమంత్రులపై సీ ఓటర్ నిర్వహించిన సర్వేలో




ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను తిరగరాస్తూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దేశ వ్యాప్తంగా టాప్-5 సీఎంల జాబితాలో చోటు దక్కింది. ప్రభుత్వ నిర్ణయాలు, పనితీరు ఆధారంగా ఈ సర్వే రూపొందించగా.. సీఎం జగన్‌కు 78.1శాతం మంది ప్రజల మద్దతు లభించింది. నాలుగో స్థానంలో సీఎం జగన్ చోటు దక్కించుకున్నారని సీ ఓటర్ సర్వే నివేదికలో తెలిపింది. ముఖ్యమంత్రిగా పాలనాబాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాది కాలంలోనే అనేక నిర్ణయాలు తీసుకున్నారని

తరువాయి 2లో..




కరోనా మహమ్మారి ప్రపంచంలో అనేక పెద్ద మార్పులు తెచ్చింది. ఇది మీ జీవనోపాధిని ఎంతో ప్రభావితం చేసింది. మీరు విపత్తు నుంచి కోలుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం **మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక లక్ష ఒక వెయ్యి ఐదు వందల కోట్లు రూపాయలు** కేటాయించింది.

- **మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాతీయ స్థాయిలో రోజు కూలీ 182 రూపాయల నుంచి 202** రూపాయలకు పెంచింది.
- ఉపాధి హామీ పథకం కింద పని కోసం మీ గ్రామ పంచాయతీలో లేదా nrega.nic.in/netnrega/HomeGp.aspx లో నమోదు చేసుకోవాలి.

**శ్రామిక సోదర సోదరీమణులారా... మీకు తెలుసా ?**

- మీకు రేషన్ కార్డు లేకపోయినా రెండు నెలలకు ఆహార ధాన్యాలు పొందొచ్చు. ఒక్కో వ్యక్తికి ఐదు కేజీల గోధుమలు లేదా బియ్యం, కుటుంబానికి ఒక కేజీ శనగలు, పప్పు ధాన్యాలు పొందవచ్చు.
- పట్టణాలలో అధికంగా ఉన్న ఇంటి అద్దెలు చెల్లించే స్తోమత లేక కార్మికులు తిరిగి తమ సొంత ఊర్లకు వెళ్లాల్సి వస్తుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికోసం ప్రధానమంత్రి అవాస్ యోజన (పట్టణ) పథకం కింద చౌక అద్దె గృహ సముదాయం లేదా అందుబాటులో ఉండే అద్దె ఇళ్ళ సముదాయం పథకాన్ని ప్రకటించింది.

**రండి, మీ కోసం ప్రత్యేకంగా సృష్టించిన ప్రయోజనాలను పొందండి !**
**ఈ కష్టకాలంలో మీరు ఒంటరి వారు కాదన్న విషయం గుర్తుంచుకోండి.**



" ఆత్మ నిర్భర భారత్ సాధన మన ముందున్న మార్గమని, ప్రస్తుత సంక్షోభం మనకి భోధిస్తోంది "

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి




మరింత సమాచారం కోసం , దయచేసి సందర్శించండి : transformingindia.mygov.in/aatmanirbharbharat

davp 22112/13/0009/2021

### తిరుమల శ్రీవారి దర్శనాలకు

## గ్రీన్ సిగ్నల్



తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులు, స్థానికులతో ట్రయల్ రన్ నడిపేందుకు అనుమతించింది. భక్తులు 6 అడుగులు భౌతికదూరం పాటిస్తూ దర్శనం కల్పించాలని టీటీడీకి ప్రభుత్వం సూచించింది. లాక్‌డౌన్ సడలింపుల నేపథ్యంలో భక్తుల దర్శనానికి అనుమతించాలని కోరుతూ టీటీడీ ఈవో రాసిన లేఖకు స్పందించిన ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జేఎస్‌వీ ప్రసాద్... అందుకు అనుమతిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా కారణంగా తిరుమలలో భక్తుల దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. తిరుమల చరిత్రలో ఇలాంటి కీలక నిర్ణయం తీసుకోవడం 128 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

### రైళ్ల పునరుద్ధరణ

## ఏపీ సర్కార్ అప్రమత్తం

విజయవాడ : లాక్‌డౌన్ కారణంగా సుమారు రెండు నెలల తరువాత రైళ్లు, విమానాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఓ వైపు కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నా.. రైళ్ల ప్రయాణాలకు కేంద్రం అనుమతినివ్వడంతో ప్రభుత్వం మరింత అలర్ట్ అయ్యింది. ప్రయాణికుల నుంచి వైరస్ వ్యాప్తిని నివారించేందుకు కఠిన చర్యలను చేపడుతోంది. దీనిలో భాగంగానే ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లు, చెక్‌పోస్టుల వద్ద ఐ మాస్క్ స్వాబ్ టెస్టుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసింది. వీటిని కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మంగళవారం విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విజయవాడలో దిగిన ప్రతి ప్రయాణికుడికి టెస్టులు నిర్వహించేందుకు టెక్నాలజీతో కూడిన వాహనాలను వినియోగిస్తున్నాం. ఈ వాహనంతో గంటకు 200 మందికి స్వాబ్ టెస్టులు చేయవచ్చు. ప్రయాణికుల సమయం వృధా కాకుండా ఉండేందుకు ఈ వాహనాలను వినియోగిస్తున్నాం. స్వాబ్ టెస్ట్ అనంతరం ఎవరి గమ్య స్థానాలకు వారిని పంపిస్తాం. టెస్టుల సమయంలోనే కోవిడ్ లక్షణాలు కనిపిస్తే ప్రభుత్వ క్వారంటైన్‌కు తరలిస్తాం. ప్రతి ఒక్కరి డేటా్మానిటరింగ్‌లో ఉంటుంది. టెస్టుల్లో పాజిటివ్ వస్తే సంబంధిత్ జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించేలా వ్యవస్థను రూపొందించాం అని తెలిపారు.

ఇక దేశవ్యాప్తంగా సోమవారం 200 రైళ్లను పునఃప్రారంభిస్తుం డటంతో రైల్వే శాఖ ప్రయాణికులకు హెల్త్ ప్రొటోకాల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఏపీలో 18 రైల్వే స్టేషన్లలోనే హెల్త్ ప్రొటోకాల్ అనుసరిస్తామని కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ ఎంటీ కృష్ణబాబు తెలిపారు. విజయవాడ మీదుగా 14 రైళ్లు నడపనున్నారని తెలిపారు.

## సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన వాయిదా

అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన వాయిదా పడింది. లాక్‌డౌన్ కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైన నేపథ్యంలో ఆయా అంశాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో, పోలవరం నిధుల గురించి కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్ర షెకావత్‌తో చర్చించాలని సీఎం వైఎస్ జగన్ భావించారు. షెడ్యూల్ ప్రకారం తాడేపల్లి నుంచి మంగళవారం ఉదయం 10 గంటలకు సీఎం బయలుదేరి వెళ్లాల్సి ఉండగా, ఈ పర్యటన వాయిదా పడింది. వలస కూలీల తరలింపుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన

తరువాయి 2లో..

## మనము - మన పరిశుభ్రత కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించిన ఎంపీడీవో

**వేములపూడి, చెట్టుపల్లి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నా ఎంపీడీవో జయ మాధవి**



నర్సీపట్నం : గ్రామాల్లో పరిశుభ్రత దేయంగా సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రయత్నాలు చేస్తున్నట్లు యంపీడిఓ జయ మాధవి విలేఖర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములపూడి లోని చెత్తతో సంపద తయారీ కేంద్రం వద్ద వాలంటీర్లకు సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చేత ప్రతిజ్ఞ చేయించారు .కేంద్రంలో ఇప్పటికే ఉన్న గ్రీన్ అంబాసిడర్ ద్వారా ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించడం పై దృష్టి సారించాలని వారికి సూచించారు .విధిగా ప్రతి ఇంటి నుండి కనీసం రెండు రూపాయల చొప్పున ప్రజల భాగస్వామ్యం ఉండే విధంగా చూడాలని కోరారు.గ్రామ వాలంటీర్ల విధులు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు ఈ కార్యక్రమంలో మెట్ట పాలెం కార్యదర్శి సందీప్,వేములపూడి పంచాయతీ కార్యదర్శి రమణ కార్యాలయ సిబ్బంది నాయుడు, ఈ ఓ పి ఆర్ డి సి హెచ్ ప్రేమలీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం



గాజువాక: పెద గంట్యాడ మండలం చిన్న గంట్యాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీకుంచుమాంబ అమ్మ వారి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి,వైఎస్సార్ సిపి76వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి రమణలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండుగ నిర్వహించిన ప్రజలం దరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ అమ్మవారిని ప్రార్థిస్తున్నానని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన నాయుడు,సారిపల్లి ఆనంద్, శ్రీను, బొమ్మల రాజు,మణి, నూకరాజు,ప్రసాద్,చింటి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీచర్లకు పదోన్నతులు కల్పించాలని వినతిపత్రం



భీమునిపట్నం : పిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు ఎన్. నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి పివిఎస్ ఆర్. ప్రసాద్ వర్మ డిఇఓ లింగేశ్వర రెడ్డి విద్యా సహాయ డైరెక్టర్ ప్రేమకుమార్, జివిఎంసి వైద్యాధికారి శ్రీనివాస రావు లను కలిసి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు. టీచర్లు పదోన్నతులు కల్పించాలని బోధనేతర పనులు అప్పగించరాదని ,తదితర సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు.ఈ కార్య క్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నాయక్ రాష్ట్ర కార్యదర్శి, గిరిజా రాణి, రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



వైయస్సార్ గృహ వసతి కి అంతా సిద్ధమేనంటున్న కమిషనర్ నర్సీపట్నం లో మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేసేందుకు మంగళవారం టిడ్కో హౌసింగ్ పక్కనే ఉన్న స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ కృష్ణవేణి ఈమె 17వ సచివాలయాన్ని సందర్శించి రివ్యూ చేశారు.



## టీడీపీలోకి 40మంది యువత చేరిక



విశాఖసిటీ : విశాఖ టీడీపీ ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు మరియు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో 29వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ ఆధ్వర్యంలో అంగటి దిబ్బ కి చెందిన వైస్సార్ సీపీ కార్యకర్తలు, వైస్సార్ సీపీ 29వార్డ్ ప్రదాన కార్యదర్శి జోగ వెంకట రమణ, బొచ్చు మహేశ్, బొట్ట మురళి, మన్యల దిలీప్, దుక్క సాయి తేజ, భూషి వాసు, పక్కుర్తి రమేశ్ కుమార్, ఇడడాసరి శ్రీనివాసు, గొలగాని అనిల్ కుమార్, జోగ వంశి,జోగ మని కంఠ,శివ కుమార్, బత్తిన మొహన్, కొరడ అప్పా రావు, పళ్ల అశోక్, ఒమ్మి సాయి మరియు 40 మంది యువత తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో టి డి పి సీనియర్ కార్యకర్తలు వినయ్, అకరబొయిన సూరిబాబు, సారిపల్లి సంతోష్, సింగంపల్లి కొండల రావు , ఒమ్మి శ్రీను, పళ్ల మధు, కే కే రాజు, జంపాన గురునాధ్, రాయన బంగార రాజు, జోగ శ్రీకాంత్, సారిపల్లి ఉదయ్ బాస్కర్, పొలిపల్లి కృష్ణ, బొర అశోక్,బండి అప్పల రాజు, సబ్బి రామకృష్ణ, తదితరులు పాల్గొనారుఈ సందర్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ 2007 లో కంటె అత్యధిక మెజార్టీ టీడీపీ అభ్యర్థిని గెలిపించుకొంటాం అని ప్రతిజ్ఞ చేశారు.

## కరోనా వైరస్ మన జీవితాలను కకావికలం చేసింది



విశాఖపట్నం : గ్రామాలలో ప్రజలు పనులు లేక, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోలేక సతమవుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో వికాస సంస్థ గ్రామాలలో ఉన్న ఒంటరి మహిళలు, వలస కార్మికులు, సంతలలో చేతి ఉత్పత్తులను (కుండలు, బుట్టలు వంటివి) చేసి అమ్ముకునే వారు వంటి వారిని 6 మండలాల నుండి 1000 మందిని ఎంపిక చేసి వారికి రేషన్ ను అజీమ్ ప్రేమజీ ఫిలాంత్రోపిక్ ఇనీషియేటివ్స్ అనే సంస్థ ఆర్థిక సహకారంతో...

ఒక్కక్కరికి దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే రేషన్ ను ఇస్తున్నది.

లబ్దిదారులను వికాస పనిచేస్తున్న మాడుగుల, బుచ్చయ్యపేట, చోడవరం, ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం మండలాల నుండి ఎంపిక చెయ్యడం జరిగింది రేషన్‌లో భాగంగా వారికి, 5 స్నానపు సబ్బులు, 3 డిటర్జెంట్ సబ్బులు, 2 కేజీల కందిపప్పు, 2 కేజీ ల రాగులు, 2 లీటర్ల నూనె, 1 కేజీ గోధుమ పిండి, 1 కేజీ చింతపండు, 1 కేజీ ఉప్పు, పావు కేజీ పసుపు, 2 కేజీల చొప్పున ఉల్లి పాయలు, ఆలు గడ్డలు, 200 గ్రా పచ్చడి, వంటివి అందించడం జరిగింది.

## వికలాంగులకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలను అందిస్తున్న మంత్రి మల్లాడి

యానాం : స్థానిక యానాం లోని ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు వికలాంగులకు నిత్యావరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గివ్ ఇండియా కంపెనీ వారిని , ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వారిని మంత్రి ప్రశంసిం చారు. అనంతరం సొసైటీ సిబ్బంది వికలాం గుల ఇంటింటికీ వెళ్లి సుమారు 100 మంది కి ఈ కిట్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఎస్.వి రెడ్డి, అడ్వైజర్ నున్న రామకృష్ణారావు ,కోఆర్డినేటర్ ప్రియాంక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## 500 ఇళ్లకు డజను కోడిగుడ్లు పంపిణీ

విశాఖసిటీ : భారతీయ జనతా పార్టీ 31 వ వార్డ్ మంగళవారం కనకాల వీధి మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో ఇంటికి డజను చొప్పున 500 ఇళ్లకు గుడ్లు పంచిపెట్టడం జరిగినది. ముఖ్య అతిథిగా సిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మరియు దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త రామ్ కుమార్ విచ్చేసారు. కార్యక్రమంలో నాతోపాటు వార్డు అధ్యక్షులు మాడేం విశ్వేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి నడుపూరు కళ్యాణ్, వార్డ్ నాయకులు అజయ్, భవనేశ్వరి మొదలగువారు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కరోనా సవాళ్లు తాత్కాలికమే

దీనినుంచి మరింతముందుకు వెళ్ళాలని అంటూ ఆయన,“ అవును! తప్పకుండా మన వృద్ధిని తిరిగి మనం సాధిస్తాం.” అని అన్నారు. భారతదేశ సమర్థత, సంక్షోభ నియంత్రణపై తనకు అపార విశ్వాసం ఉందన్నారు. భారతదేశ ప్రతిభ, టెక్నాలజీ, దాని వినూత్న ఆవిష్కరణలు,భారతదేశ మేధోసంపద, భారత రైతాంగం, ఎం.ఎస్.ఎం.ఇలు,ఎంటర్‌ప్రెన్యూయర్లను చూసిన తర్వాత మనం వృద్ధిని తిరిగిసాధించగలమన్న గట్టి నమ్మకం తనకు ఉందని ఆయన అన్నారు.

మన వృద్ధివేగాన్ని కరోనా తగ్గించి ఉండవచ్చు,కాని, ఇవాళ మనముందున్న గొప్ప వాస్తవమేమంటే, భారతదేశం లాక్‌డౌన్ దశను అధిగమించి ,అన్ -లాక్ తొలి దశలో ప్రవేశించిందని ప్రధానమంత్రి అన్నారు. ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ భాగం అన్-లాక్ - ఫేజ్ -1 లో ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. జూన్ 8 తరువాత ఇంకా చాలా ప్రారంభం కానున్నాయని ఆయన చెప్పారు. తిరిగి వృద్ధి సాధించడం ప్రారంభమైందని ఆయన అన్నారు.

ప్రపంచంలా కరోనా వ్యాపిస్తున్న దశలో భారతదేశం సరైన సమయంలో , సరైన చర్యలు తీసుకున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

“ ఇతర దేశాలతో పోల్చి చూసినప్పుడు, భారతదేశంలో లాక్‌డౌన్ ప్రభావం ఎంత విస్తృతమైనదో ఇవాళ మనం తెలుసుకోగలుగుతున్నాం. ” అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. “ కరోనాకు వ్యతిరేకంగా తిరిగి ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడం మన అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటి” అని ప్రధానమంత్రి అన్నారు. ఇందుకు, తక్షణం చేపట్టవలసిన , దీర్ఘకాలంలో అవసరమైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

ప్రస్తుత సంక్షోభ సమయంలో ప్రజలకు సహాయపడేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రధానమంత్రి వివరించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన, పేదలకు తక్షణ ప్రయోజనం కలిగించేందుకు సహాయపడినట్టు ఆయన చెప్పారు. ఈ పథకం కింద 74 కోట్ల మంది లబ్ధిదారులకు రేషన్ సరఫరా చేసినట్టు ప్రధానమంత్రి చెప్పారు. వలస కార్మికులకు ఉచిత రేషన్ అందించినట్టు ఆయన తెలిపారు.మహిళలు, వయోధికులు, కార్మికులు, ఇలా ప్రతి ఒక్కరూ దీనివల్ల లబ్ధిపొందారని చెప్పారు. లాక్‌డౌన్ సమయంలో పేదలకు 8 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లను, అదికూడా ఉచితంగానే ప్రభుత్వం పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. 50 లక్షల మంది ప్రైవేటు ఉద్యోగులు 24 శాతం ఇపిఎఫ్ ప్రభుత్వ కంట్రిబ్యూషన్ మొత్తాన్నివారివారి బ్యాంకు ఖాతాల ద్వారా పొందారన్నారు. ఇది మొత్తం 800 కోట్ల రూపాయలు.

ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి, భారతదేశాన్ని శరవేగంతో తిరిగి అబివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి అత్యంత ముఖ్యమైన ఐదు అంశాలను ప్రదానమంత్రి పేర్కొన్నారు. అవి -సంకల్పం, సమ్మిళతత్వం, పెట్టుబడులు, మౌలికసదుపాయాలు, నూతన ఆవిష్కరణలు. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న సాహసోపేత నిర్ణయాలలో ఇవి ప్రతిఫలించాయని ప్రధానమంత్రి చెప్పారు. చాలా రంగాలను భవిష్యత్తుకు సిద్ధపడేట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

“ మన దృష్టిలో సంస్కరణలనేవి ఏదో యాదృచ్ఛికంగా చేపడుతున్నవో లేక అరకొర నిర్ణయాలో కాదు. మన దృష్టిలో సంస్కరణలంటే ఒక పద్ధతి ప్రకారం, ప్రణాళికాబద్ధంగా , సమీకృతమైన, అనుసంధానత కలిగిన, భవిష్యత్తుతో ముడిపడిన ప్రక్రియలు.మన దృష్టిలో సంస్కరణలంటే నిర్ణయాలు తీసుకోవడానికిగల సాహసం, అలాగే వాటిని తగిన హేతుబద్ధ ముగింపునకు తీసుకువెళ్ళడం” అని ఆయన అన్నారు. ప్రైవేటు పారిశ్రామిక రంగంలో ప్రోత్సాహక వాతావరణం కల్పించేందుకు తీసుకున్న పలు చర్యలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఇన్‌సాల్వెన్సీ, దివాలా కోడ్(ఐబిసి), బ్యాంకుల విలీనం, జిఎస్‌టి, వ్యక్తుల ప్రమేయం లేకుండా ఐటి అసెస్‌మెంట్ వంటి పలు కీలక నిర్ణయాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

దేశం ఆశలు వదులుకున్నరంగాలలోకూడా ప్రభుత్వం విధానపరమైన సంస్కరణలు తీసుకువస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు. వ్యవసాయ రంగం గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, స్వాతంత్ర్యానంతరం రూపొందించిన నియమ నిబంధనలు రైతులను, మధ్యదళారీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేశాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఎపిఎంసి) చట్టానికి సవరణలు తీసుకువచ్చిన అనంతరం ప్రస్తుతం రైతులు దేశంలోని ఎవరికైనా , ఏ రాష్ట్రంలోని వారికైనా తమ ఉత్పత్తులను అమ్ముకునే హక్కు కలిగిఉన్నారని చెప్పారు.

మన కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని , ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు, కార్మిక సంస్కరణలు చేపడుతున్నట్టు ప్రధానమంత్రి చెప్పారు. గతంలో ప్రైవేటు రంగాన్ని అనుమతించని, వ్యూహాత్మకం కాని రంగాలలో ప్రైవేటు రంగాన్నిప్రస్తుతం అనుమతించడం జరిగిందన్నారు. బొగ్గు రంగంలో వాణిజ్య మైనింగ్ కార్యకలాపాలను అనుమతించినట్టు ప్రధానమంత్రి తెలిపారు. “ ఈ దిశగా, మైనింగ్ , ఇంధనం, లేదా పరిశోధన, సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ప్రభుత్వం ముందుకు పోతున్నది. ప్రతి రంగంలోనూ పరిశ్రమ వర్గాలకు అవకాశాలు దక్కుతాయి. యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి. వీటన్నింటికీ మించి దేశ వ్యూహాత్మక రంగంలో ప్రైవేటు రంగం భాగస్వామ్యం కూడా వాస్తవ రూపం ధరించనుంది. అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నా, లేక అణు ఇంధన రంగంలో నూతన అవకాశాలను అన్వేషించదలచినా అన్ని అవకాశాలూ పూర్తిగా మీముందు ఉన్నాయి” అని ప్రధానమంత్రి పరిశ్రమ వర్గాలకు చెప్పారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎంటర్ ప్రైజ్‌ల (ఎం.ఎస్.ఎం.ఇ)రంగం మన దేశానికి ఒక ఆర్థిక ఇంజిన్ వంటిదని , ఇది మన జిడిపిలో 30 శాతం వరకు సమకూరుస్తున్నదని ప్రధాని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఇ ల నిర్వచనాన్ని అప్‌డేట్ చేయాలని పరిశ్రమ వర్గాలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నాయని, దానిని నెరవేర్చడం జరిగిందని చెప్పారు.దీనితో ఎం.ఎస్.ఎం.ఇలు ఇక ఎలాంటి చింతలు లేకుండా పురోగమించడానికి అవకాశం ఉంటుందని, ఎం.ఎస్.ఎం.ఇ హోదా నిలుపుకోవడానికి ఇతర మార్గాలు ఎంచుకోవలసిన అవసరం ఇక ఎంతమాత్రం ఉండదని ఆయన అన్నారు. 200 కోట్ల రూపాయల వరకూ ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్లకు అంతర్జాతీయ టెండర్ల విధానాన్ని రద్దు చేశారని,దేశ ఎం.ఎస్.ఎం.ఇలలో పనిచేస్తున్న కోట్లాది అసోసియేట్లకు ప్రయోజనం కలిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రధానమంత్రి చెప్పారు.

ప్రపంచదేశాలకు భారతదేశంపై గొప్ప ఆశలు ఉన్నాయని , వారు ఇండియాను ఎంతగానో విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. ఇండియా 150 కిపైగా దేశాలకు మందులు సరఫరా చేసి సహాయపడిందని ప్రధానమంత్రి చెప్పారు.విశ్వసనీయమైన , నమ్మకమైన భాగస్వామికోసం ప్రపంచం ఎదురు చూస్తున్నదని ఆయన చెప్పారు. భారతదేశంలో ఈ శక్తిసామర్థ్యాలు, బలం , సమర్థత ఉన్నాయన్నారు . భారతదేశం పట్ల పెరుగుతున్న విశ్వాసాన్ని, పరిశ్రమ వర్గాలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

వృద్ధిని తిరిగి సాధించడం ఎంతమాత్రం కష్టం కాదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. అత్యంత గొప్ప విషయం ఏమంటే, ప్రస్తుతం భారత పరిశ్రమల ముందు ఉన్న స్పష్టమైన మార్గం ,ఆత్మనిర్భర భారత్ అని ప్రధానమంత్రి చెప్పారు. ఆత్మనిర్భర భారత్ అంటే మనం బలపడి, ప్రపంచాన్నిబలోపేతం చేయడమన్నారు. ఆత్మనిర్భర భారత్ అంటే ప్రపంచ ఆర్థికవ్యవస్థతో పూర్తిగా సమ్మిళితం కావడమని, అలాగే దానికి అండగా నిలవడమని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సప్లయ్ చెయిన్‌లో భారత దేశ వాటాను బలోపేతం చేసేందుకు , బలమైన లోకల్ సప్లయ్ చెయిన్‌ను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు.కరోనా అనంతర కాలంలో ఇండియా స్వావలంబన సాధించేందుకు సిఐఐ వంటి పెద్ద సంస్థలు ముందుకు వచ్చికొత్త పాత్ర పోషించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. దేశంలో తయారైన ఉత్పత్తులు ఉండాలని, ప్రపంచం కోసం తయారు చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో ఉత్పాదకతను పెంచేందుకు లక్ష్యాలు నిర్ణయించాల్సిందిగా పరిశ్రమవర్గాలను ప్రధానమంత్రి కోరారు. వ్యక్తిగత రక్షణ పరికరాలను -పిపిఇ ల పరిశ్రమ తయారు చేయడంలో , అది కూడా మూడు నెలల్లో వందల కోట్ల రూపాయల విలువగలవాటిని తయారు చేయడంలో ఈ రంగం కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెట్టడానికి, రైతులతో భాగస్వామ్యానికి గల అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు. గ్రామాలకు సమీపంలో స్థానిక వ్యవసాయాధారిత ఉత్పత్తుల క్లస్టర్లకు తగిన మౌలిక సదుపాయాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.దేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రైవేటు రంగాన్ని ఒక భాగస్వామిగా ప్రభుత్వం భావిస్తున్నట్టు ప్రధానమంత్రి చెప్పారు. ఆత్మ నిర్భర భారత్ అభియాన్‌కు సంబంధించి పరిశ్రమ వర్గాల ప్రతి అవసరాన్ని తీర్చనున్నట్టు ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. దేశాన్ని స్వావలంబన సాధించేలా చేసేందుకు పరిశ్రమ వర్గాలు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చేందుకు తమ సంపూర్ణ శక్తియుక్తులు కేంద్రీకరించాలని ప్రధానమంత్రి పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు.

## టాప్-5లో సీఎం జగన్

తెలిపింది. ఇక అత్యధిక ప్రజాదారణ లభించిన ముఖ్యమంత్రి జాబితాలో ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ తొలి స్థానంలో ఉండగా, తరువాత స్థానాల్లో ఛత్తీస్‌గఢ్, కేరళ ముఖ్యమంత్రులు భూపేశ్ వాఘేలా, పినరయి విజయన్ ఉన్నారు. ఐదో స్థానంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నిలిచారు.

## సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన వాయిదా

పలు విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుకున్నారు. అరేబియా సముద్రంలో ఏర్పడ్డ పెను తుపాను కారణంగా.. అత్యవసర చర్యలపై వరుస సమావేశాలతో బిజీ ఉన్నందున వాయిదా వేసుకోమని హోంశాఖ కోరిన నేపథ్యంలో సీఎం పర్యటన వాయిదా పడింది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి



భీమునిపట్నం : జీ వీఎంసి భీమిలి జోన్ మూడు, రెండు వార్డుల్లో మంగళవారం పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రోడ్లులు కాలువలకు సుమారు 77.40 లక్షలతో శంకు స్థాపనలు చేసారు. జీవీఎంసి మూడవ వార్డ్ గొల్లవీధి, గెడ్డ వీధి, కృష్ణాకోలని లలో సి సి రోడ్ లు , కాలువలు నిర్మాణానికి ముప్పయి ఐదు లక్షలు కేటాయించారు.అలాగే రెండవ వార్డ్ రాజలింగంపేట, రాయిప్పాలెం, యాత కుమ్మరి పాలెంలలో సి సి రోడ్‌లు , కాలు వలు 42.40 లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సి.హెచ్ గోవిందరావు, రెండు, మూడవ వార్డ్ ల నాయుకులు ఎస్.కరుణాకర్ రెడ్డి,ఎస్ సరళా రాణి, మైలపల్లి షణ్ముఖ రావు, మైలపల్లి భారతి, మాజీ కౌన్సిలర్ పాసి స్వర్ణలత, డి.దుర్గారెడ్డి, బాకి రమణా రెడ్డి, వాసుపల్లి. కొండబాబు, అల్లిపిల్లి. నర్సింగరావు, అల్లిపిల్లి ఎల్లాజీ (రంగ ), చెల్లూరి గౌరినాయుడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ మన జీవితాలను కకావికలం చేసింది




విశాఖపట్నం : కరోనా వైరస్ మన జీవితాలను కకావికలం చేసింది. గ్రామాలలో ప్రజలు పనులు లేక, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోలేక సతమవుతున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో వికాస సంస్థ గ్రామాలలో ఉన్న ఒంటరి మహిళలు, వలస కార్మికులు, సంతలలో చేతి ఉత్పత్తులను (కుండలు, బుట్టలు వంటివి) చేసి అమ్ముకునే వారు వంటి వారిని 6 మండలాల నుండి 1000 మందిని ఎంపిక చేసి వారికి రేషన్ ను అజీమ్ ప్రేమజీ ఫిలాంత్రోపిక్ ఇనీషియేటివ్స్ అనే సంస్థ ఆర్థిక సహకారం తో ఒక్కక్కరికి దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే రేషన్ ను ఇస్తున్నది. లబ్దిదారులను వికాస పనిచేస్తున్న మాడుగుల, బుచ్చయ్యపేట, చోడ వరం, ఆనందపురం, పద్మనాభం భీముని పట్నం మండలాల నుండి ఎంపిక చెయ్యడం జరిగింది రేషన్ లో భాగంగా వారికి, 5 స్నానపు సబ్బులు, 3 డిటర్జెంట్ సబ్బులు, 2 కేజీల కందిపప్పు, 2 కేజీ ల రాగులు, 2 లీటర్ల నూనె, 1 కేజీ గోధుమ పిండి, 1 కేజీ చింతపండు, 1 కేజీ ఉప్పు, పావు కేజీ పసుపు, 2 కేజీ ల చొప్పున ఉల్లిపాయలు, ఆలు గడ్డలు, 200 గ్రా పచ్చడి, వంటివి అందించడం జరిగింది.

# గీతం -2020 అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, ఫార్మశీ, బి.ఎస్సీ, బికామ్, బి.ఎ, ఎం.బిఎ, నర్సింగ్ కోర్సులలో ప్రవేశాలకు అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది.గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూర్ ప్రాంగణాలలో 2020-2021 విద్యాసంవత్సరానికి గాను ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో జూన్ 5వ తేదీ వరకు జరగనున్న గీతం ప్రవేశాలలో ఈ ఏడాది నిర్వహించిన ప్రవేశ పరీక్ష గాట్ -2020లో టాప్ ర్యాంక్‌లు సాధించిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా చదివే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అడ్మిషన్ కౌన్సిలింగ్ ఆన్‌లైన్‌లో సీట్ల కేటాయింపును ఆయన ప్రారంభిం చారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగుల సంక్షేమానికి కృషి



గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంక్షేమానికి ఐ ఎన్ టి యు సి విశేష కృషి చేస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ ప్లాంట్ సెంట్రల్ స్టోర్ జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ,గుర్తింపు యూనియన్ కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. కరోనా కష్టకాలంలో ఉద్యోగులు ప్రాణాన్ని పణంగా పెట్టి విధులు నిర్వహించారని ఈ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు .అనంతరం ఈ.డి. వర్క్స కె. విద్యాసాగర్ ను కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ముఖ్యంగా క్యాంటీన్లో శుభ్రత లోపించిందని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. ప్లాంట్ లోఅన్ని క్యాంటీన్ లను శుభ్రపరచాలని , ముఖ్యంగా వాష్ బేసిన్లను క్లీన్ చేయాలని కోరారు . అదేవిధంగా పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా తయారు చేయాలని , పాడైపోయిన ఫ్యాన్ బాగు చేయాలని కోరారు. కర్మాగారంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉందని యాజమాన్యం స్పందించి కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు .ఈ కార్యక్రమంలో గంధం వెంకట్రావు సంపూర్ణశ్రీ, బి ఎం కే నాయక్ ,నెల్లి అప్పలరాజు , ఎం ఏస్ అర్ ప్రసాద్, జి వి సుబ్బయ్య, కె వి గౌరీ ప్రసాద్ , పి వి రమణ మూర్తి, ఏం ఎన్ రెడ్డి, దేవుడు ,వేణు వర్మ, గంగవరం గోపి,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు
# భాస్కర్ చేయూత



అనకాపల్లి : 80వ వార్డు పరిధిలోగల చినరామస్వామి కోవెల వద్ద ఫించను రాని, ఓ వృద్ధురాలికి భాస్కరరావు చేయూతని అందజేసారు. 80వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ కొణతాల భాస్కరరావు దృష్టికి ఈ వృద్దులరాలు సమస్యను వాలంటరీ కోన కృష్ణ తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించారు. నెలకు సరిపడ బియ్యం, కిరాణా, సరుకులను మంగళవారం అందజేసారు. ఈసందర్భంగా భాస్కరరావు మాట్లా డుతూ వృద్దురాలి బాధలను గుర్తించి, చేయూత అందించడం జరిగిందన్నారు. నెల నెల ఫించను వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్దానిక శాసన సభ్యుడి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో మాట్లాడించి, ఫించను అందేలా చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల శ్రీరామ్,కె. ఎమ్.నాయుడు, కోరుబిల్లి పరి, కోరుబిల్లి ఆరుద్ర,కర్రి అప్పాజీ, విల్లూరి సంతోష్, కొణతాల చందు,పెంటకోట సునీల్,వాలంటీర్ కృష్ణ మరియు దాడి మిత్రబృందం పాల్గొన్నారు.

# పేద గిరిజన వృద్ధురాలికి కర్రి స్వామి నిత్యావసరాలు అందజేత



సింహాచలం: 98 వ వార్డ్ పరిధి లో మంగళవారం నాడు కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గోశాల లేఅవుట్ లో పై భాగంలో ఉన్న గిరిజన కుటుంబానికి చెందిన నిరుపేదలైన 80 సంవత్సరాల వృద్ధురాలైన సోమల ముత్యాలమ్మ కళ్ళు కనిపించకుండా అనారోగ్యంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనై అవస్థలు పడుతున్నారని శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ కు ఆమె పరిస్థితులు బంటుమిల్లి మహేశ్వర్ రావు గారు తెలియజేయగా ట్రస్ట్ చైర్మన్ శ్రీ కర్రీ అప్పలస్వామి ఆర్థిక సహాయంతో ఆమెకు పది కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిలు, రెండు కేజీలు ఉప్మా నూక, సబ్బులు మరియు షాంపూలు మొదలగు నిత్య అవసర వస్తువులు ఆమెకి పంపిణీ చేయడం జరిగింది.

ప్రజలంతా పరిశుభ్రంగా ఉంటూ ఈ కరోనా వైరస్ నాశనం అయ్యే వరకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడివి వరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కొలుసు గుర్నాథరావు, బంటుమిల్లి మహేశ్వరరావు, లోగిశ గణేష్, మరియు ఎన్ అప్పారావు, పట్నాల ధర్మ, ప్రకాష్, మెంటి పైడ్రాజు వరహాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా యూనివర్సిటీలో ఉద్యోగులకు శానిటైజర్లు, మాస్కులు, పుచ్ఛకాయల పంపిణీ




విశాఖసిటీ : ఆంధ్రా యూనివర్సిటీలో జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు గుంటూబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో టీచింగ్ , నాన్ టీచింగ్ ఉద్యోగుల కు సానిటైజేర్ లు, మాస్క్ లు, పుచ్చకాయల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ త్వరలో ఉద్యోగుల సమస్యలు ను పరిష్కరించ బడతాయని అన్నారు.

రాజ్యసభ సభ్యులు , ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిది పెద్దలు సాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళామని తెలిపారు. జననేత సీఎం జగన్మోహన్ రెడ్డి ఉద్యోగుల శ్రేయస్సు కోసం హెల్త్ కార్డు మంజూరు చేసారని ఈ ఘనత జగన్ కే దక్కుతుందిని అన్నారు. ఒక సంవత్సర పరిపాలన కాలంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో హామీలు తో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సీఎం గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ మరియు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు గుంటుబోయిన రవికుమార్ , చైర్మన్ జాలాది రవి , సెక్రటరీ అప్పారావు , అప్పలరాజు రిజిస్ట్రారర్ శ్రీ కృష్ణ మోహన్ , ప్రొఫెసర్ వెంకట్ రావు లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చదవండి చదివించండి
'విజయభాను'

# గ్రామ వాలంటీర్లకు 'డ్రెస్ కోడ్ 'పెట్టాలి

**- మాజీ డిప్యూటీ మేయర్, వైకాపానేత దాడి సత్యన్నారాయణ**




ములగాడ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ వాలంటీరీ, సచివాలయం వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు, సచివాలయం సిబ్బందికి ఏకరూప దుస్తులు తప్పని సరి చేయాలని మాజీ డిప్యూటీ మేయర్ వైకాపా నేత దాడి సత్యన్నారాయణ ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, వైకాపా నేత విజయసాయిరెడ్డి, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరా వులకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా దాడి సత్యన్నారాయణ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ వలన ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరుతుండడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, ముఖ్యంగా కరోన సమయంలో వారందించిన సేవలు ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకోచ్చాయని అన్నారు. అయితే వాలంటరీలు, సచివాలయ సిబ్బంది సివిల్ డ్రెస్‌లో ఉండడం వలన ప్రజల వద్దకు వచ్చేటప్పుడు, లేదా ప్రజలు వారి వద్దకు వెళ్ళేటప్పుడు వారిని గుర్తించేందుకు ప్రజలు కొంత ఇబ్బందిపడుతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రమొత్తం విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు ఏకరూప దుస్తులు కేటాయిస్తే ప్రజలు గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. దీనివలన ఎవరు వాలంటీర్లో ,ఎవరు సచివాలయ సిబ్బందో అర్థం అయ్యేవీలుంటుందని తన వ్యక్తిగత అభిప్రయాన్ని వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, రాష్ట్ర పర్యా వరణశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# గవరవరం పర్యటించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



గవరవరం గ్రామాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని గవరవరం గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం పర్యటించారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు డి ఈ విద్యాసాగర్ తదితరులతో కలసి పర్యటించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్య భాగం నుంచి చెరో పక్క 50 అడుగుల చొప్పున 100 అడుగులు విస్తీర్ణంలో రహదారి పనులు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు అలాగే గౌరవరం వద్ద ఉన్న వంతెన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సుమారుగా 50 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 10న రాష్ట్రానికి నైరుతి

విశాఖపట్నం : నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, జూన్9, 10 తేదీల్లో తెలుగు రాష్ట్రాలను పలకరించనున్నాయని విశాఖ వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలకు, మాల్దీ వులు, కొమోరిన్ ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. అలాగే 48 గంటల్లో ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతా లకు విస్తరించనున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో జూన్ 1వ తేదీకి కేరళ తీరాన్ని తాకనున్న రుతుపవనాలు.. జూన్ 9, 10 తేదీల్లో తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించ నున్నట్లు తెలిపారు.

## నిత్యావసర సరుకులు సరఫరా చేయాలి...
# మద్యం దుకాణాలు మూసివేయాలి



గాజువాక : కారోన నేపథ్యంలో నిత్యావసర వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, మద్యం షాపులను మూసివేయాలని సీఐటీయూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మంగళవారం గాజువాక సీఐటీయూ కార్యాలయం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా వైరస్ వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన లాక్డౌన్ వలన భవన నిర్మాణం కార్మికులు, వలస కార్మికులు, తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. ప్రధానంగా 6 డిమాండ్లతో నిరసన ప్రదర్శనను ప్రారంభించినట్లు తెలిపారు. లాక్‌డౌన్ కాలంలో ప్రతి కుటుంబానికి 7500/- రూపాయలు ఇవ్వాలని, లాక్ డౌన్ కాలంలో ప్రతి కుటుం బానికి17 నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, ప్రతి మహిళలపై జరిగే హింసలను అరికట్టాలని, వలస కార్మికులకు పట్టణ ప్రాంతంలో 200 రోజులు గ్రామీణ ఉపాధి పథకం కల్పించాలని, లాక్‌డౌన్ కాలం లో మద్యం అమ్మకాలు రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాజువాక డివిజన్ అధ్యక్షులు, జి. సుబ్బారావు ఎం.రాంబాబు, డి. రమణ ,కిరీటం,కె. వి. రమణ, గొలగానీ. అప్పారావు. ఎస్ కే నజీర్ ఐద్వా నాయకులు సంతోషం,నాగమణి, లక్ష్మీ గణేష్. నాగరాజు. బాలరాజు. మరియు ఆఫీస్ బేరర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## పర్యాటకానికి కరోనా ఎఫెక్ట్

చైనా తర్వాత జనసాంద్రత ఎక్కువ కలిగిన దక్షిణాసియాలో వైరస్ విస్తరిస్తే పెను ఉపద్రవమే. సార్క్ దేశాలన్నింటా ఒకేవిధమైన వాతావరణ పరిస్థితులుంటాయి. జీవనరీతులు, ప్రమాణాలు కూడా దాదాపుగా ఒకే స్థాయిలో ఉంటాయి. అయినా ఈ దేశాల్లో ఒక్కో దేశానిది ఒక్కో సమస్య. మాల్దీవులకు వైరస్‌ను నిలువరించే ఆర్థిక, వైద్య, శాస్త్రపరిజ్ఞానం తగినంతగా లేదు. నిధుల కొరత సరేసరి. శ్రీలంక, భూటాన్ లాంటి దేశాలు చిన్నవైనా టూరిజం గణనీయంగా ఉంటుంది. గరిష్ఠ స్థాయిలో ప్రపంచ దేశాలనుంచి సందర్శకులుంటారు. కాబట్టి వైరస్ విస్తరణ ప్రమాదం ఎక్కువ. దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంస్థ (సార్క్) పునరుజ్జీవనానికి కరోనా వైరస్ పరోక్ష దోహదకారిగా మారుతున్నది. బద్ధ శత్రువులైనా ఆపద సమయాల్లో దగ్గరవుతారన్న నానుడిని నిజం చేస్తూ ఇన్నాళ్లూ ఎడమొఖం, పెడమొఖంగా ఉన్న దేశాలు ఏకతాటిపైకి వచ్చి చేయిచేయి కలుపుతున్నాయి. దక్షిణాసియా దేశాల్లో వైరస్ విస్తరించకుండా కట్టడి చేసేందుకు కలిసి నడువటానికి సమాయత్తమవుతున్నాయి. పాకిస్థాన్‌తో సహా సార్క్ సభ్యదేశాలన్నీ భారత్ పిలుపునకు సానుకూలంగా స్పందించాయి. దేశ దేశాలను వణికిస్తున్న కోవిడ్-19ని ఎదుర్కోవటం కోసం సార్క్ దేశాల మధ్య పరస్పర సహకారం అవసరమని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపునకు సార్క్ దేశాధినేతల నుంచి తక్షణ స్పందన లభించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా మోదీ ప్రతిపాదించిన వెంటనే సార్క్ సభ్యదేశాధినేతలంతా దృశ్య మాధ్యమ సదస్సులో భాగస్వాములవటం ముదావహం. సార్క్ దేశాల మధ్య గత నాలుగేండ్లుగా సయోధ్య లేదు. భారత్‌లో యురి ఉగ్రదాడి నేపథ్యంలో 2016లో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరుగాల్సిన సార్క్ సదస్సును భారత్‌తో సహా మిగతా సభ్య దేశాలన్నీ బహిష్కరించాయి. పాకిస్థాన్ తన భూభాగాన్ని ఉగ్రవాదానికి స్థావరంగా చేయటం మానేయాలని డిమాండ్ చేశాయి. ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు మాత్రమే టెర్రరిజానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరులో పాక్ పాత్రను విశ్వసిస్తామని తేల్చి చెప్పా యి. అప్పటినుంచి ఈ ప్రాంతీయ కూటమి ద్వారా సాగే దౌత్య, రాజకీయ సంబంధాలు నామమాత్రంగా మిగిలిపోయాయి. ప్రాంతీయాభివృ ద్ధి, వర్తక వాణిజ్యాల కోసం సభ్యదేశాల మధ్య అత్యున్నత రాజకీయచర్చలు జరుగాలని శ్రీలం క, నేపాల్, మాల్దీవులు అప్పటినుంచీ కోరుతున్నాయి. కానీ దానికి తగిన రాజకీయ వాతావర ణం లేదని భారత్ చెబుతూ వచ్చింది. కోరలు చాస్తున్న కోవిడ్ కాటునుంచి దక్షిణాసియా ప్రాం తాన్ని సంరక్షించుకోవాలంటే ముందస్తు చర్యలు అవసరమని గుర్తించిన భారత్ తగురీతిన చొరవ తీసుకున్నది. సార్క్ సభ్యదేశాలైన ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల అధినేతలతో వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రతిపాదించింది. మోదీ ప్రతిపాదనకు సార్క్ నేతలంతా స్వల్పవ్యవధిలో నే స్పందించారు. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ శస్త్రచికిత్స చేసుకొని దవాఖాన నుంచి బయటకు వచ్చిన మరునాడే పాలుపంచుకోవడాన్ని బట్టి సదస్సుకు లభించిన ప్రాధాన్యం అవగతమవుతున్నది. పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ మాత్రం నేరు గా భాగస్వామి కాకుండా ఆరోగ్యరంగ సలహాదా రు జాఫర్ మీర్జాను నియోగించారు. ఎప్పటిలాగే ఈ సందర్భంగా కూడా పాకిస్థాన్ రాజకీయ ప్రస్తావనలు చేసి వక్రబుద్ధిని చాటుకున్నది. మానవాళికి ప్రమాదం ముంచుకొస్తున్న పరిస్థితుల్లో కూడా మానవీయంగా స్పందించేబదులు రాజకీయాలు చేయటం గర్హనీయం. చైనా తర్వాత జనసాంద్రత ఎక్కువ కలిగిన దక్షిణాసియాలో వైరస్ విస్తరిస్తే పెను ఉపద్రవమే. సార్క్ దేశాలన్నింటా ఒకేవిధమైన వాతావరణ పరిస్థితులుంటాయి. జీవనరీతులు, ప్రమాణాలు కూడా దాదాపుగా ఒకే స్థాయిలో ఉంటాయి. అయినా ఈ దేశాల్లో ఒక్కో దేశానిది ఒక్కో సమస్య. మాల్దీవులకు వైరస్‌ను నిలువరించే ఆర్థిక, వైద్య, శాస్త్రపరిజ్ఞానం తగినంతగా లేదు. నిధుల కొరత సరేసరి. శ్రీలంక, భూటాన్ లాంటి దేశాలు చిన్నవైనా టూరిజం గణనీయంగా ఉంటుంది. గరిష్ఠస్థాయిలో ప్రపంచ దేశాలనుంచి సందర్శకులుంటారు. కాబట్టి వైరస్ విస్తరణ ప్రమాదం ఎక్కు వ. ఈ దేశాలన్నింటా విస్తారంగా ఉన్న గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో వైరస్ మరింత ప్రమాదభరితంగా మారే అవకాశం ఉన్నది. అందుకే కోవిడ్-19ను నిలువరించటం కోసం ప్రధాని మోదీ ఇప్పటికే కోటి డాలర్ల సాయాన్ని ప్రకటించి, మిగతా దేశాలకు మార్గదర్శకంగా నిలిచారు. పొరుగు దేశాల వినతి మేరకు వైద్య బృందాలను పంపేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. మాల్దీవుల విజ్ఞప్తి మేరకు 48 గంటల్లోనే భారత్ అత్యవసర వైద్యసిబ్బందిని పంపించింది. ఇరాన్ చేసి న వినతులను కూడా మానవతా దృక్పథంతో పరిశీలిస్తున్నట్లు భారత్ తెలిపింది. కరోనాను కట్టడి చేసేందుకు మోదీ తీసుకున్న చొరవను అమెరికా, రష్యా దేశాధినేతలు కూడా శ్లాఘించటం గమనించదగినది. సార్క్ తరహాలో జీ-20 దేశాలు కూడా ఆన్‌లైన్ యంత్రాంగంతో అనుసంధానమవ్వాలని భారత్ ప్రతిపాదించింది.

## ఉపాధి హామీ పథకం పనులు పరిశీలన

### అనంతగిరి మండలపరిషత్ అభివృద్ధి అధికారి యు కూర్మారావు

అనంతగిరి : ఈరోజు కాశీపట్నం,ఎన్. ఆర్.పురం గ్రామాలలో MGNREGS కింద చేపడుతున్న 9 పనులు అనంతగిరి మండలపరిషత్ అభివృద్ధి అధికారి యు కూర్మారావు సందర్శించడం జరిగింది. గోస్థాని నది దాటివెళ్లి, వేతన లబ్ధిదారులకు పనిప్రదేశంలో అనుసరించ వలసిన సూచనలు తెలియజేయడం జరిగింది. ప్రస్తుత లాక్ డౌన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి లో ఉపాధిహామీ పనులు వల్ల తాము ఎంతో లబ్దిపొందుతున్నామని తమ అభిప్రాయాలను కొందరు మహిళా కూలీలు వ్యక్తం చేశారు. అదే సమయంలో డిడబ్ల్యూఎం.పిడి. క్షేత్ర స్థాయి అధికారులతో జరిపిన టేలికాన్ఫెరెన్సులో అక్కడ ఉన్న ఏ. పి.ఓ మొబైల్ ఫోన్ ద్వారా తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఎన్. ఆర్.పురంలో వినూత్నంగా తవ్విన మట్టిని వేరేచోట డంప్ చేయడానికి ఇక్కడ గతంలో మైనింగ్ లో ఉపయోగించే ట్రాక్ ట్రాలీని చక్కగా వినియోగించు కోవటం గమనార్హం.

ఎన్. ఆర్.పురంలో జరిగిన గ్రామసభలో కొత్తగా హార్టి కల్చర్ కింద చిన్న విస్తీర్ణంలో కూడా మొక్కలు నాటే వెసులుబాటు కల్పించటం జరిగిందని,అలాగే ఉపాధిహామీ పథకం పనులు మస్తర్ నమోదులు,ఇతర అంశాలు పై స్థానిక సచివాలయంలో కంప్యూటర్లోకి అప్లోడ్ చేసే వెసులుబాటు ఈరోజు నుండి కల్పించడం జరిగింది.

## రాష్ట్ర సాంకేతిక సమన్వయకర్తల నియామకం

అమరావతి: పత్రికలు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రసారమైన కథనాలు, వార్తలు, సమాచారంపై పర్యవేక్షణకు ఎనిమిది మందిని స్టేట్ టెక్నికల్ కోఆర్డినేటర్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. వారిలో చేకూరి కిరణ్, జక్కం సుధాకర్‌రెడ్డి, మల్లాది సందీప్‌కుమార్, ఎ.లింగారెడ్డి, కేపీ ప్రసాద్‌రెడ్డి, ఐ.నారాయణరెడ్డి, జి.దశరథరామిరెడ్డి, వై.రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు. వీరంతా నిరంతరం సమాచారం,కథనాలపై నివేదికలను రూపొందిస్తూ వాటిని ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంవో)కు ఎప్పటికప్పుడు నివేదిస్తారు. ఈ బృందం సభ్యులను గతంలో సాంకేతిక సమన్వయకర్తలుగా ప్రభుత్వం నియమించగా.. తాజాగా వారి పోస్టుల్ని రాష్ట్ర సాంకేతిక సమన్వయ కర్తలుగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) సీఈవో ఆధ్వర్యంలోని విభాగంలో పనిచేస్తారని ప్రభుత్వం నియామక ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## కొండచరియలు విరిగిపడి 20 మంది మృతి



డిస్‌పూర్ : అసోంలో కొండచరియలు విరిగిపడి 20 మంది మృతిచెందారు. మూడు వేర్వేరు చోట్ల మంగళవారం జరిగిన ఈ ప్రమాదాల్లో 20 మంది మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని కరీమ్‌గంజ్ జిల్లాలోని కలియాగంజ్‌లో కొండచరియలు విరిగిపడి ఆరుగురు, కాచర్ జిల్లాలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు, హైలాకాండి జిల్లాలో ఏడుగురు చనిపోయారు.

కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలకు ఎన్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనలపై అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ముంబైకి రెడ్ అలర్ట్

హైదరాబాద్: సూపర్ సైక్లోన్ 'నింపన్' సృష్టించిన బీభత్సం నుంచి ఇంకా కోలుకోకముందే మరో తుపాను దూసుకొస్తోంది. అరేబియా సముద్రంలో ఏర్పడిన 'నిసర్గ' తుపాను మహారాష్ట్ర, గుజరాత్ తీరాలపై విరుచుకుపడనుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. ముంబైకి సమీపంలో ఈ తుపాను బుధవారం తీరం దాటే అవకాశముందని తెలిపింది. తుపాను తీరం దాటే సమయంలో భయంకరమైన గాలులు వీస్తాయని, ముంబై వాసులు అప్రమత్తంగా ఉండాలని రెడ్ అలర్ట్ జారీ చేసింది. శతాబ్దకాలంలో ముంబై మహానగరాన్ని తాకనున్న రెండో అతిపెద్ద తుపానుగా 'నిసర్గ'ను పేర్కొంటున్నారు.

'అరేబియా సముద్ర ప్రాంతాల్లో కొనసాగుతున్న వాయుగుండం దక్షిణ నైరుతి దిశగా 900 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఇది రాగల 12 గంటల్లో మరింత బలపడి తూర్పు మధ్య, దాన్ని ఆనుకొని ఉన్న ఆగ్నేయ అరేబియా సముద్రం ప్రాంతాల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. తదుపరి 24 గంటల్లో బలపడి తూర్పు మధ్య అరేబియా సముద్రం ప్రాంతాల్లో తుపానుగా మారే అవకాశం ఉంది. ప్రారంభంలో మంగళవారం ఉదయం వరకు ఉత్తర దిశగా ప్రయాణించి తరువాత ఉత్తర ఈశాన్య దిశగా బుధవారం సాయంత్రం లేదా రాత్రి సమయంలో హరిహరేశ్వర్ (రైగర్, మహారాష్ట్ర), దామన్ మధ్య ఉత్తర మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్ తీరాలను దాటే అవకాశం ఉంద'ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సీనియర్ అధికారి రాజారావు వెల్లడించారు.

రాగల 24 గంటల్లో ముంబైపై తుపాను తీవ్ర ప్రభావం చూపనుందన్న సమాచారం నేపథ్యంలో కేంద్ర హెంశాఖ మంత్రి అమిత్ షా వీడియో కాన్ఫరెన్స్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేతో మాట్లాడారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు 39 బృందాలను పంపినట్టు జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) ప్రకటించింది.

## 'ఢిల్లీ కరోనా' కొత్త యాప్ ప్రారంభించిన ఢిల్లీ సీఎం

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హాస్పిటల్ బెడ్స్, ఇతర సమాచారం కోసం "ఢిల్లీ కరోనా" యాప్ ను ప్రారంభించారు. కరోనా కంటే నాలుగు అడుగులు తమ ప్రభుత్వం ముందే ఉందని, ఆందోళన అవసరం లేదని మరోసారి పునరుద్ఘాటించారు. తాజా వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఢిల్లీ సీఎం ఈ యాప్‌ను లాంచ్ చేశారు. కరోనా బారిన పడిన వారి చికిత్స, ఆసుపత్రిలోకావాల్సిన సౌకర్యాలపై అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే.. ఏయే హా?స్పిటల్‌లో ఎన్నెన్ని పడకలు ఖాళీగా ఉన్నాయో లాంటి వివరాలు లభిస్తాయని తెలిపారు.

కోవిడ్-19 రోగులకు ఆసుపత్రి పడకలు, వెంటిలేటర్లను ట్రాక్ చేయడానికి ఈ మొబైల్ అప్లికేషన్‌ను తీసుకొచ్చామని కేజ్రీవాల్ చెప్పారు.

## కవి సమయం

## అన్న ద్వేషం కూడదు

ప్రతి జీవి బతకడానికి నీరు, గాలి, ఆహారం అత్యావసరం. అన్ని ప్రాణులూ తమకు కావలసిన ఆహారం కోసం శ్రమిస్తాయి. ఆహారంలో అమితమైన శక్తి దాగి వుంది. నిప్పులో, నీటిలో దాగిన శక్తి మనకు కంటపడదు. అలాగే ఆహారమున వున్న శక్తి అంతుపట్టదు. కాబట్టి అన్నాన్ని ద్వేషించరాదు. మనదేశంలో ఎందరో ఆహారం కోసం అలమటిస్తున్నారు. ఒక్కపూట ఇంత అన్నం దొరికితే చాలు అనుకునే పేదలున్నారు. మరో పక్క మనదేశంలో ఎంతో ఆహారాన్ని వృథాగా పాడుచేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్నో పథకాలు పెట్టినా అవి అందరి ఆకలిని తీర్చలేకపోతున్నాయి. దానికి తోడు అవినీతి వుండనే వుంది. అయితే మనలో చాలా మంది తినే ఆహారానికి వంకలు పెడుతూ వుంటారు. ఇది బాగా లేదు. అది బాగా లేదు అని నానా యాగీ చేస్తుంటారు. తినే అన్నానికి అసలు వంకలు పెట్టకూడదు. అన్నము కూడా దొరకక అలమటించే వారిని తలచుకుని మన అదృష్టానికి ఆనందించాలి. పైగా అన్నాన్ని దూషించడమంటే దైవాన్ని దూషించడమే. అందుకే 'అన్నద్వేషం బ్రహ్మ ద్వేషం కూడదు' అన్నారు పెద్దలు. కాబట్టి మనకు లభించిన ఆహారాన్ని తృప్తిగా తినాలి తప్ప వంకలు పెట్టకూడదు. అలాగే ఆహారాన్ని వృథా చేయకుండా ఎక్కువైతే నిజమైన అన్నార్తులకు దానిని అందించాలి. అప్పుడే అది సద్వినియోగమవుతుంది. ఈ విషయాన్ని గురించి ఓ శతక పద్యాన్ని మననం చేసుకుందాం.

నిప్పులోని శక్తి నీటదాగినశక్తి
గాలిలోని శక్తి కంటపడదు
అంతుపట్టలేవు ఆహారమున శక్తి
కంటి నలుసుర పులికంటిమాట!

...రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి: ద్వాదశి ఉ.7.28; త్రయోదశి తె.5.10; స్వాతి రా.7.56; రా.వ.1.11ల 2.41.

బుధవారం 03-06-2020

**మేషం** :వస్త్ర, పచారీ, ఫ్యాన్సీ, మందుల వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఇంట ఒక శుభకార్యానికి యత్నాలు సాగిస్తారు. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. ఏజెంట్లు, బ్రోకర్లకు సామాన్యం. దంపతుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. గతంలో ఒకరికిచ్చిన హామీ వల్ల వర్తమానంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. **వృషభం** : మీ శ్రీమతి ప్రోద్బలంతో విలువైన వస్తువులు కొను గోలు చేస్తారు. స్త్రీలపై బంధువులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. ఉద్యోగస్తులు ఎంత సమర్థంగా పనిచేసినా అధికారులను మెప్పించటం కష్టమే. నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు సంబంధించిన లేఖలు అందుకుంటారు. **మిథునం** : ఉద్యోగస్తులకు అడ్వాన్స్‌లు, సెలవులు మంజూరవుతాయి. పారిశ్రామిక రంగాల వారికి, కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి అభ్యంతరా లెదురవుతాయి. వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు మంచి ఫలితాలనిస్తాయి. **కర్కాటకం** :ఆత్మీయులు, సన్నిహితులను కలుసుకుంటారు. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏకాగ్రత ముఖ్యం. మీ వాహనం మరమ్మత్తుకు గురయ్యే ఆస్కారం ఉంది. ఎంత తమా యించుకున్నా ఎదుటివారు మిమ్మల్ని రెచ్చగొట్టేలా మాట్లాడుతారు. **సింహం** : నూతన వ్యాపారాల్లో ఆటంకాలు తొలగి కొంత అనుభవం గడిస్తారు, ఏ పని తలపెట్టినా మధ్యలోనే నిలిపివేయవలసి వస్తుంది. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. కాంట్రాక్టర్లకు పనివారలతో చికాకులు తప్పవు. సోదరీ, సోదరుల మధ్య సఖ్యత లోపం, పట్టింపులు అధికంగా ఉంటాయి. **కన్య** : వస్త్ర, బంగారం వ్యాపారులకు పనివారలతో చికాకులు తప్పవు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు మందకొడిగా సాగుతాయి. ఉమ్మడి వ్యవహారాలు, ఆస్తి, కోర్టు వివాదాలు ఒక పట్టాన పరిష్కారం కావు. స్త్రీలకు బంధువులతో పట్టింపులు, చికాకులు తప్పవు. మనస్సుకు నచ్చని సంఘటనలు ఎదుర్కొంటారు. **తుల** : పత్రికా సంస్థలలోని వారు ఎంత శ్రమించినా గుర్తింపు ఉండదు. మీ బలహీనతలు, మాటతీరు అదుపులో ఉంచుకోవడం క్షేమదాయకం. ప్రేమికుల తొందరపాటు అనర్థాలకు దారితీస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్లుగా ఖర్చులు సిద్ధంగా ఉంటాయి. అర్థంగా ముగించిన పనులు పునఃప్రారంభిస్తారు. **వృశ్చికం** :బ్యాంకు పనులు వాయిదాపడతాయి. కష్ట సమయాలలో అయిన వారికి తోడుగా నిలుస్తారు. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. ప్రముఖ కంపెనీల షేర్ల విలువలు పెరుగుతాయి. ఆస్తి పంపకాలలో తలెత్తిన విబేధాలు పరిష్కారమవుతాయి. కొబ్బరి, పండ్లు, పూలు, చిరు వ్యాపారులకు లాభదాయకం. **ధనుస్సు** :ప్రింటింగ్, స్టేషనరీ రంగాలలోని వారికి ఒత్తిడి, చికాకులు తప్పవు. ఉద్యోగస్తులు కొత్తగా వచ్చిన అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలను ఎదుర్కొంటారు. స్త్రీలకు విలువైన వస్తువుల అమర్చుకోవాలనే కోరిక స్ఫురిస్తుంది. ప్రయాణాలలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. **మకరం** :ముఖ్యమైన వ్యవహారాలు, పనులు మీరు చూసుకోవటమే ఉత్తమం. కోర్టు వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. ఉపాధ్యాయులు విద్యార్థుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. దైవ, సేవా కార్యక్రమాలలో ఆటంకాలను అధిగమిస్తారు. **కుంభం** :ఆర్థిక విషయాలలో పురోభివృద్ధి, కార్యసాధనలో అనుకూలతలు ఉంటాయి. విజ్ఞతతో మీ ప్రత్యర్థులను సన్నిహితులగా మార్చుకుంటారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళ చెందుతారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదారులను ఆకట్టుకుంటారు. స్పెక్యులేషన్ రంగాల వారి అంచనాలు ఫలిస్తాయి. **మీనం** : మీ సంతానం కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల పట్ల ఆసక్తి నెలకొంటుంది. వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళకువ అవసరం. కీలక శాఖలలో ఉన్న అధికారులకు బాధ్యతల మార్పిడి, బదిలీలు తప్పవు. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశాలు లభిస్తాయి.



## లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోద్దై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.



భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో మంగళవారం తోపుడుబళ్లపై వ్యాపారం చేసుకునే వీధి వర్తకులకు మోడీ కిట్స్ అందజేయడం జరిగింది. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వి.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ కొప్పుల రామ్‌కుమార్, నగర కార్యదర్శి సూరాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



కోటఉరట్ల : కోటవురట్ల మండలంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయి పడ్డా జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. హైకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెంబర్ 57 ప్రకారం రూ:10000లకు తగ్గకుండా జీతాలు ఇచ్చి పారిశుధ్య కార్మికులను అదుకోవాలని మంగళవారం సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు పెంటకోట వెంకటస్వామి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి.డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో కోటవురట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు అనంతరం ఎంపీడీఓ సువర్ణ రాజుకి వినితి పత్రం ఇచ్చి పారి శుద్ధ్య కార్మికులు వారు సమస్యలు వివరించి మాకు న్యాయం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పి నూకరాజు డి శ్రీను యు సత్తిబాబు కే.నాగేశ్వరరావు కె.అచ్చి



కరోనా విపత్తు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులని గుర్తించి దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ జగదాంబ జంక్షన్‌లో గల వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 29వ వార్డ్ ఆటో సోదరులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ .. ఈ కార్యక్రమంలో 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు, పాత 20వవార్డు, కొత్త 29వవార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, 30వవార్డు అధ్యక్షురాలు పూరిపల్లి జ్యోతి, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్జీ పాలిమర్స్ బాధితుల ప్రాణాలను కాపాడండి

- నిర్లక్ష్యాన్ని వీడి వైద్య సేవలను అందించండి.
- చనిపోయిన కనకరాజుకి కోటి రూపాయిలు ప్రకటించండి.
- బాధితులుగా గుర్తించిన 5 వేలమందికి నష్టపరిహారం చెల్లించండి.
- పోలీస్ నిర్భందాన్ని విరమించండి.



విశాఖపట్నం : ఎల్జీపాలిమర్స్ స్టైరీన్ గ్యాస్ లీక్ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై వైద్యం పొందుతూ నిన్న(జూన్ 1)న చనిపోయారు. జిల్లా కలెక్టర్ లేదా ఏ ఒక్క అధికారి కూడా కుటుంబ సభ్యులను పరామర్శించకపోగా తీవ్ర ఆంధోళన కలిగిస్తున్నది. కనీసం పోస్టుమర్టం చేపించటానికి కూడా పోలీసులు, అధికారులు తిరష్కార ధోరణితో మాట్లాడారు. ఈ చర్యలను సిపిఎం పార్టీ విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. సక్రమంగా వైద్యం చేసినట్లయితే కనకరాజు చనిపోయేవాడు కాదు. ఈ చావుకి ప్రధాన కారణం ప్రభుత్వం యొక్క వైద్య నిర్లక్ష్యమే. ఈ నిర్లక్ష్యం వల్లే వారం రోజుల క్రితం పాల యంకాయమ్మ కూడా చనిపోయింది. వీరిద్దరికీ ఇప్పటికీ ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించలేదు. తక్షణమే ఇరువురికి కోటిరూపాయిలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. స్టైరీన్ గ్యాస్ యొక్క ప్రభావం రోజురోజుకీ పెరుగుతున్నది. హాస్పటల్ పాలవుతున్నవారు పెరుగుతున్నారు. ప్రభుత్వం వైద్య సేవలు చాలా బాధ్యతారహితంగా నామమాత్రంగా ఉన్నాయి. బాదిత గ్రామాల్లో హెల్త్ ఎమర్జన్సీ విధించి బాదితులందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ప్రాణాలు కాపాడాలని సిపిఎం పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

స్టైరీన్ గ్యాస్‌కి గురైన బాదితులందరికీ 10 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించి బాదితులను కూడా ప్రభుత్వం గుర్తించి వారి దగ్గర నుండి ఆధార్, బ్యాంక్ ఎకౌంట్ నెంబర్లను తీసుకుంది. ఇప్పటికీ 5 వేల మందికి నష్ట పరిహారం చెల్లించలేదు. ఈ రోజు వందలాదిమంది బాదితులు నిరసన కార్యక్రమం చేశారు. ప్రభుత్వం వెంటనే వీరందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

బాధిత గ్రామాలన్నీ పోలీస్ వలయంలో ఉన్నాయి. బాదితులు గొంతు నొక్కుతున్నారు. వీధుల్లో పోలీస్ నిఘా పెట్టి భయబ్రాంతులను చేస్తున్నారు. సమస్య లను కూడా చెప్పుకోనివ్వటం లేదు. సిపిఎం పార్టీతో పాటు ఇతర పార్టీ నాయకులను బెదిరిస్తున్నారు. ఇవి చట్ట వ్యతిరేక నిరంకుశ చర్యలు. తక్షణమే పోలీస్ నిరంకుశ చర్యలు విడనాడాలని బాదిత గ్రామాలనుండి పోలీస్ పహారాన్ని విరమించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

# ఘనంగా జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : విశాఖపట్నం నగర మాజీ మేయర్, అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ సబ్బం హరి, భీమిలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్, భీమిలి డివిజన్ టీడీపి అధ్యక్షుడు గంటా నూకరాజు జన్మదినం సందర్భంగా భీమిలి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఎల్లవేళలా మీ దయ మాపై ఉండాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజీ, కనకల అప్పలనాయుడు, ఎస్ జోగా రావు కొక్కిరి అప్పన్న, దాసరి వెంకటేష్, తది తరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చడమే వివేకానంద సంస్థ ఆశయం...

**గర్భిణీలకు, శిశువుల తల్లులకు, అనాధలకు..ఆహార పొట్లాలు పంపిణీ.. - నిరుపేద కుటుంబాలకు బియ్యము, నిత్యావసర వస్తువులు కూరగాయల అందజేత.. 72 రోజులుగా.. అలుపెరగకుండా.. సేవా కార్యక్రమాలు...**



విశాఖపట్నం : నిరుపేదల ఆకలి తీర్చడమే..శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయమని..అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలియజేశారు. లాక్ డౌన్ కారణంగా... నిరుపేద కుటుంబాలు ఆకలితో అలమటించ కూడదనే ఆశయంతో.. 72 రోజులుగా అలుపెరగకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నిరుపేద కుటుంబాల.. ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లు, ఇతర నిత్యవసర వస్తువులు, కూరగాయలు పండ్లు, రొట్టెలు అందజేస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబాలు కరోనా బారిన పడకుండా ఉండేందుకు.. మాస్కులు, సబ్బులు, శానిటైజర్లు పంపిణీ చేశామన్నారు.. ప్రభుత్వ ఘోషా ఆసుపత్రిలో ఉండే.. గర్భిణీలకు, శిశువుల తల్లులకు, వారి సహాయకులకు, కూరగాయలు అమ్మే రైతులకు, రోడ్లపై జీవనం సాగించే అనాధలకు, వలసకూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, క్యాబ్ డ్రైవర్లకు, వీధుల్లో తిరుగుతూ చేపలు అమ్మే మత్స్యకార మహిళలకు, జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి..72 రోజులుగా ఉదయం రాగి జావ, అల్పాహారాలు, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందజేస్తున్నామని వెల్లడించారు.. దీంతోపాటు భవన నిర్మాణ కార్మికులకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# ప్రత్యేక హోదా రావాలి



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా గురించి. ఎన్నికల హామీల లో ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పిన మాటను నిలబెట్టు కోవాలని...

అలాగే కేంద్ర ప్రభుత్వం తో పోరాడి ప్రత్యేక హెూదా తెస్తారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్య క్షులు డా. శైలజానాథ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.ఎ.నారాయణరావు ఆదేశాలు మేరకు విశాఖపట్నం లో ముఖ్యమంత్రికి విశాఖ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉత్తరం రాయడం జరిగింది.

ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సంవత్సరం పాలన పుర్తి అయిన సందర్భంగా ప్రత్యేక హెూదా తెచ్చినట్లు అయితే, ఉద్యోగ కల్పన, రైతులకు ఉచిత విద్యుత్, ఎరువులు, పారిశ్రామిక అభివృద్ధి చెందుట, రైతు కులీలకు 200రోజులు ఉపాధి కల్పించుట, పేద ప్రజలకు కరెంట్ ఛార్జీలు తగ్గించుట ఇటువంటి పథకా లను ప్రజలకు అందించినట్లు అయితే ప్రభుత్వ పాలన బాగుండేదని నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు తెలిపారు.

# రైతుబజార్‌లోనే కాయగూరలు అమ్మకాలు అనుమతించాలి



చోడవరం రైతు బజార్ వద్ద వంటా వార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న కాయగూరల వ్యాపారులు

చోడవరం : పట్టణంలోని నూతనంగా నిర్మాణం జరిగిన రైతు బజార్ లోనే కాయగూరలు అమ్మకాలు సాగించేందుకు అనుమతించాలని స్థానిక వ్యాపారులు నిరసన తెలిపారు. చోడవరం మార్కెట్ యార్డ్ కు రైతు బజారు తరలించాలి అంటూ అధికారులు ఆదేశించిన నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా గత ఐదు రోజుల నుంచి కాయగూరల వ్యాపారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

దీనిలో భాగంగా మంగళవారం వ్యాపారులంతా వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఊరు శివారులో ఉన్న మార్కెట్ యార్డ్ కు బజార్ తరలించడం వల్ల అమ్మకాలు ఆశాజనకంగా ఉండవని...

దీనివల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని తమకు న్యాయం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు.

**LOSS OF PASSPORT**

I, SEKHARAMANTRI SUJATHA W/O SEKHARAMANTRI VENKATESWARA RAO, Residing at 10-9, YELLAPUVANIPALEM, GOPALAPATNAM, VISAKHAPATNAM, AP 530027 hereby declare that I lost my original Passport No. S0952162,Issued on 26" MARCH, 2018 by Passport Office, Visakhapatnam, Valid upto: 25'" MARCH, 2028 while was traveling by motor cycle from my house Yellapuvanipalem to Gopalapatnam, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact 8500368776.

# ఓఎన్‌జిసి సంస్థ కిట్లు అందజేత

యానాం : కరోణ వైరస్ వలన దేశంలో లాక్ డౌన్ నేపద్యంలో నియోజకవర్గం లో గల ప్రజ లు ఇబ్బందులకు గురవుతున్న వారికి ఓ ఎన్ జి సి సంస్థ నిత్యవసర వస్తువుల కిట్లు మంగళవారం జి.ఎం.సి.బాలయోగి కాలనీ తదితర ప్రాంతాలలో లో అందజేసే కార్యక్రమాన్ని సంస్థ ప్రతినిధులు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో గల సుమారు 20 వేల కుటుంబాలకు ఈ కిట్లను త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు ఇదే మాదిరి కిట్లను రిలయన్స్ సంస్థ ద్వారా కూడా త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. కష్టకాలంలో ఇలాంటి ఈ సంస్థలు ఇలాంటి సహకారాలు అందించడం సంతోషకరమని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 270 నాటు సారా ప్యాకెట్లు స్వాధీనం

దేవరాపల్లి : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా నిల్వ ఉందన్న సమాచారం అందుకున్న మేరకు ఎస్ఐ పి. నరసింహమూర్తి హుటాహుటిన, తమ సిబ్బంది సాయి, ప్రసాద్, వెంకటరావు ల సహకారంతో సారాను పట్టుకున్నారు. మండలానికి సమీపంలో గల నగరం పాలెం గ్రామనికి చెందిన సుకూరు రాజు బాబు వద్ద నుండి 270 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని రాజబాబు ను స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ ఐ తెలిపారు.



# జూన్ 5 పర్యావరణ దినోత్సవం మానవహారంలో పాల్గొనండి

## - ప్రజా సంఘాల ఐక్యవేదిక



విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా జూన్ 5న ఉదయం 9 గంటలకు గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుండి జరిగే మానవహారంలో భౌతిక దూరం పాటించి ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఈ రోజు నగర సిఐటియు కార్యాలయం వద్ద జరిగిన ప్రెస్‌మీట్‌లో విడుదల చేశారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం. జీవకోటి ప్రాణాలు, పర్యావరణం కాపాడుటకు ప్రపంచమంతా అనేక కార్యక్రమాలు జరుగుతాయి. సన్‌రైజ్‌సిటీ అయిన విశాఖపట్నం ప్రజలముందు ఈ బాధ్యత మరింత ఎక్కువ వుంది. విశాల సముద్రతీర ప్రాంతాన్నే కలిగివుండటమే కాక కీలకమైన పరిశ్రమలు కలిగివుండటం విశాఖ ప్రత్యేకత. విష రసాయనాలు పదార్థాలు కలిగివుండి, వీటిని విడుదల చేసే పరిశ్రమలు 22 విశాఖలో ఉన్నాయని ప్రభుత్వమే ప్రకటించింది. వీటిలో మే 7న ఎల్‌జి పాలిమర్స్ ఘోర దుర్ఘటన స్టైరీన్ విషవాయువు లీకై ఇప్పటికే 14 మందిని బలిదీసుకుంది. సుమారు 500 మంది ఆసుపత్రుపాలయ్యారు. 22పశువులు చనిపోయాయి. 100 పశువులు పాలుకి పనికిరావు. జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ మృతిచెందాయి. చెట్లు మాడిపోయాయి. పాలిమర్స్ పరిసర గ్రామాలతో పాటు గోపాలపట్నం, వేపగుంట ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీసారు. విశాఖ ప్రజలు ఆందోళన చెందారు. ఈ విషవాయువు దుష్ప్రభావం తమ ఆరోగ్యాలపై ఎలావుందోననే భయం ప్రజల్లో నెలకొంది. గ్యాస్‌లీకైతేనే ఇంత నష్టం జరిగితే ట్యాంకు పేలివుంటే పరిస్థితి ఎలావుండేది. దీనింతటికీ ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యమే కారణమని ప్రభుత్వ కమిటీలు నివేదిస్తున్నాయి. లీకైన స్టైరిన్ విషవాయువుకన్నా ప్రమాదకర రసాయనక ట్యాంకులు ఎల్‌జి పాలిమర్స్ కంపెనీలో ఉన్నాయని బయటపడింది. ఒక పరిశ్రమలోనే ఇన్ని విష రసాయనాలుంటే 22 పరిశ్రమల్లో ఇంకెన్ని ఉన్నాయో! విశాఖ ప్రజల జీవనం విషవలయంలో వున్నామని అర్థమవుతుంది. పరిశ్రమల ఏర్పాటు, విస్తరణలకు అనుమతులు మంజూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల, జీవకోటి, పర్యావరణ రక్షణకు ప్రాధాన్యతనివ్వాలి. కానీ! ఎల్‌జి పాలిమర్స్ విషయంలో నిబంధనలన్నింటినీ ప్రక్కన పడేశాయి. ఎల్‌జి పాలిమర్స్ దక్షిణకొరియా దేశానికి సంబంధించిన ఒక బహుళజాతి సంస్థ. విశాఖలో సంవత్సరానికి సుమారు 400 కోట్లు లాభాలు ఆర్జిస్తోంది. కేవలం 350 మందికి ఉపాధి కల్పిస్తోంది. యాజమాన్యానికి లాభాలు తప్ప ప్రజల ప్రాణాలు ముఖ్యంకాదు. పర్యావరణ అనుమతులు లేకుండా కాలుష్యకారక పరిశ్రమ నడపడం నేరం. కానీ; 2001 నుండి అనుమతులు లేకుండా 6సార్లు కంపెనీ విస్తరించింది. దీనికి పర్యావరణ అనుమతులిచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. అయినా 2017 లో రాష్ట్ర ప్రభుత్వం, ఎపి కాలుష్యనియంత్రణ మండలి అనుమతులిచ్చాయి. అయినా కేంద్ర ప్రభుత్వం కావాలని జోక్యం చేసుకోలేదు. కాలుష్యాన్ని నియంత్రించాలనే డిమాండ్లతో ప్రపంచ పర్యావరణ దినం జూన్ 5న ఉదయం 9 గంటలకు గోపాలపట్నం పెట్రోల్‌బంక్ నుండి మానవహారం కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు "భౌతికదూరం" పాటిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎం.జగ్గునాయుడు సిఐటియు ప్రధాన కార్యదర్శి, యుఎస్ఎన్‌రాజు డివైఎఫ్ఐ కార్యదర్శి, జి.ప్రియాంక ఐద్వా నగర కార్యదర్శి, ఎం.చంటి సహాయ కార్యదర్శి ప్రజానాట్య మండలి, బి.బి.గణేష్ కార్యదర్శి వార్వా, ఎం.శ్రీకాంత్ ప్రజారోగ్యవేదిక, చంద్రమౌళి ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటి, టి.కామేశ్వరరావు, వై.రాజు అధ్యక్షులు కెవిపిఎస్, ఎస్.జ్యోతీశ్వరరావు, కె.కుమార మంగళం పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీక్‌కు మరొకరు మృతి

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకీ హాస్పటిల్ పాలవుతున్న ప్రజలు**

**చనిపోయిన మృతుడికి కోటి రూపాయిలు నష్టపరిహారం చెల్లించాలి - సిపిఎం డిమాండ్**

విశాఖపట్నం : మే 7వ తేదీన జరిగిన ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీక్ దుర్ఘటనకు ఈ రోజు(01.06.20)న యలమంచిలి కనకరాజు(45 సం॥) అనే యువకుడు మృతి చెందాడు. గత వారం రోజులుగా శ్వాసకోశ సమస్య, ఆయాశం, వాంతులు, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో హాస్పటిలో చికిత్స పొందతూ ఈ రోజు చనిపోయాడు. స్టైరీన్ గ్యాస్ ప్రభావం ప్రజలపై నేటికి తీవ్రంగా కనిపిస్తున్నది. 5 రోజుల క్రితం పాల యంకాయ్యమ్మ అనే మహిళ స్టైరీన్ గ్యాస్ శరీరంలో పేరుకుపోవడంతో చనిపోయారు. తక్షణమే చనిపోయిన మృతులకు కోటి రూపాయిలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మృతులకి పోస్టుమర్టం చేయకుండా వివిధ తప్పుడు ఆరోపనకి పాల్పడుతున్నది.

బాధిత గ్రామాల్లో పరిస్థితి తీవ్ర ఆంధోళనకరంగా వుంది. రోజురోజుకీ స్టైరీన్ గ్యాస్‌కు గురైన బాదితులు హాస్పటిల్ పాలవడం పెరుగుతుంది. నిన్న వాంతులు, కళ్ళు మంటలు, పొట్ట ఉబ్బరం, శ్వాసకోశ సమస్యతో నందమూరి నగరకు చెందిన సతీష్ కుమార్ సురక్ష హాస్పటిల్‌లో జాయిన్ అయి శికిత్స పొందు తున్నారు. వారం రోజుల క్రితం కార్తీక అనే యువ కుడు తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణపాయి స్థితిలో కెజీహెచ్‌లో జాయ నయ్యారు. ఇలా ప్రతిరోజూ నలుగుర, ఐదు గురుకు శ్వాసకోస, ఆయాశం, పొట్ట ఉబ్బడం, వాంతులు అవ్వడం వంటి సమస్య లతో హాస్పటిల్‌లో జాయనవుతున్నారు.

రాష్ట్రప్రభుత్వం బాధిత గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో తీవ్ర వైఫల్యం చెందింది. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్లే నేడు కనకరాజు మృతి, ప్రతిరోజు మెరుగైన వైద్య సేవలు అందించినట్లయితే వీరు చనిపోయేవారు కాదు. హాస్పటిల్ పాలయ్యేవారు ఉండేవారు కాదు. ప్రభుత్వం బాదితులపై పోలీస్ ఉక్కు పాదం మోపింది. ప్రజలను నోరెత్తనీయడం లేదు. భయభ్రాంతులు చేస్తున్నారు. అక్రమ కేసులు పెడుతూ భయపెడుతున్నారు.

# చెరువు అభివృద్ధికి ఏటికె శ్రమదానం



విజయనగరం: వేసవి ఎద్దడికి దాదాపుగా చెరువులు నీళ్ళులేక బావురు మంటు న్నాయి. ఈ దశలో విజయనగరం బాబా మెట్టలోని 2.50 సెంట్ల చెరువుకి కూడా అదే పరిస్థితి దాపురించింది. స్థానిక బాబామెట్టలోని ఏ.టి.కె.సేవాసంస్థకు 221 సర్వేనెంబరుతో 2ఎకరాల 50 సెట్లను ఆనాటి కలెక్టర్ సంస్థ కార్యదర్శి పేరుమీద ఆర్.సి.నెంబరు 1326 న 10వ తేదీన 11వ నెల 2009లో అభివృద్ధి నిమిత్తం ఇచ్చారు. నాటి నుండి ఏటికె సంస్థ దానిని బాగుచేసేందుకు లక్షలాది రూపాయల పనిని స్వచ్ఛంధంగా చేపట్టింది. ముందుగా చెరువులో పూడిక తీసి, రెండు భాగాలుగా దానిని విభజించి ఒక .50 సెంట్లు పశువుల త్రాగునీటి కోసం, మిగతాది చెరువు అభివృద్ధి చేసి చుట్టూ మొక్కలు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. దాని ప్రకారం 2009 నుంచి నాలుగు సార్లు ఆ పనులను కార్యకర్తలు చేశారు. కాగా ఈ ఏడాది కూడా అదే పరిస్థితి రావడంతో చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి, చెరువులోకి నీటిని నింపేందుకు గొట్టాలు వేసి ఆహ్లాదకరంగా దానిని మార్చేందుకు పనులు మొదలు పెట్టింది. సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్, ప్రధానకార్యదర్శి ఎం.విజయభాస్కర్, మరియు నాగూర్ మీరా, ఖాదర్ బాబు, ఏలూరు తేజ, గిరి, ముసిలి నాయుడు, స్వామి, మనోజ్, హర్ష, సాయి, ఈశ్వరరావు,శ్రీను, ఓంకార్, రోహిత్, నౌషద్, రాజు, భాస్కరరావు, బోల తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి దాదాపుగా మొక్కలు నాటడం అలాగే పిచ్చిమొక్కలు తీసి వేయడంతో చెరువు మరలా పూర్వపు కళను సంతరించుకుంది. ఈ వేసవి ఎద్దడికి పశు వులకు..ఇతర మొక్కల పెంపకానికి నీటిని నిల్వల సామర్థ్యాన్ని పెంచేందుకు చేస్తున్న ఈ కృషిని చూసి స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



అనకాపల్లి : పట్టణంలో కోట్ని వీధికి చెందిన బాధితురాలికి వైఎస్ఆర్ భీమా రెండు లక్షల రూపాయల చెక్కును అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ మంగళవారం అందించారు. ఇటీవల కె. తాతారావు, మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఆదు కోవాలని స్థానికులు కోరడంతో తాతారావు భార్య జయమ్మకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కును అందజేశారు. పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం ఆదుకునేందుకు ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్సి పలకా రవి, కోరుకొండ రాఘవ, జాజుల రమేష్, అప్పికొండ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాం : నియోజవర్గంలో అభివృద్ధి చేస్తున్న ఆయుష్ ఆసుపత్రి, ఠాగూర్ కల్చర్ సెంటర్, తదితర అభివృద్ధి పనులను మంగళవారం ఉదయం పరిశీలించిన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి లాక్ డౌన్ వలనన నిలిసి పోయిన పనులను తిరిగి ప్రారంభించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రభుత్వ భూమి అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## - తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు ధర్నా



దేవరాపల్లి : ప్రభుత్వ భూమి ఆక్రమణ దార్లుని పై చర్యలు తీసుకోవాలని, వ్వవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రాజు డిమాండ్ చేసారు. మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం గిరిజనులు సామాజిక దూరం పాటించి మాస్కులు ధరించి నిరసన తెలిపారు. అనంతరం వెంకన్న మట్లాడుతూ గర్సింగిపంచాయితీ రెవిన్యూ సర్వే నెంబరు 74/1 74/2 గల జిరాయితీ భూమి కి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని విశాఖపట్నం కు చేందిన కొంతమంది ధనవంతులు ఆక్రమించుకొని ప్రొక్లయనర్ ద్వారా చదును చేయడం జరిగిందని పేర్కొన్నారు.

దీన్ని అడ్డు కోవటానకి ప్రయత్నం చేసిన డొర్రచేరువు కించు మండ గ్రామాలకు చెందిన గిరిజనులు పై భూఅక్రమణ దారుడు తిరగబడి దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమణ దారునిపై చర్యలు తీసుకోని గిరిజనులు సాగు చేసుకునేందుకు అభూమిని తిరిగి అప్పగించాలని వెంకన్న తహశీల్దార్ జె. రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

స్పందించిన తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ అక్రమణదారుని పైచర్యలు తీసుకుంటామని హమి ఇచ్చారు. ఈకార్యక్రమంలో బొర్రబోయిన పైడిపల్లి ,జన్నికొండబాబు బొర్రబోయినపోతురాజు కంచరి సహదేవుడు కంచరి అప్పలనర్సమ్మ గూట్లలక్మి. తదితరులు పాల్గొన్నారు.

# భారీగా మద్యం స్వాధీనం





విజయనగరం : స్పెషల్ ఎఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. శ్రీదేవీ రావు స్పెషల్ ఎన్ ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లా లో దాడులు నిర్వహించి, 150 సారా పాకెట్లు, 126 లీటర్ల సారా, 81 క్వార్టరు బాటిల్లు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టరు స్వాధీనం చేసుకున్నట్లుగా, 150 లీటర్లు బెల్లం ఊటలు ద్వంసం చేసేట్లుగా ఎస్ ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాలతో ఎఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీ రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఇ.బి సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా సీతానగరం పి.ఎస్ పరిధిలో 150 సారా పాకెట్లు మరియు 15 క్వార్టరు బాటిల్లు, చీపురుపల్లి పరిధిలో 07 క్వార్టరు బాటిల్లు, పాచిపెంట పరిధిలో 120 లీటర్లు సారా, ఆంద్రా పరిధిలో 06 లీటర్లు సారా, వల్లంపూడి పరిధిలో 48 క్వార్టరు బాటిల్లు, గజపతినగరం పి.ఎస్ పరిధిలో 11 క్వార్టర్ బాటిల్లు స్వాదీనం చేసుకొన్నామని, మక్కువ పరిధిలో 10200 విలువ చేసే ఖైనీ గుట్కాలు స్వాధీనం చేసుకొన్నామని, ఎల్విన్ పేట పి.ఎస్ పరిధిలో 150 లీటర్లు బెల్లం ఊటలు ద్వంసం చేశామని 13 మందిని అదుపులోనికి తీసుకొన్నామని, అదే విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లును జామి పిఎస్ పరిధిలో 01 ఇసుక ట్రాక్టరు, చీపురుపల్లి పి.ఎస్ పరిధిలో 01 ట్రాక్టరు పరిధిలో స్వాధీనం చేసుకొని, 02 వ్యక్తులను అదపులోనికి తీసుకొన్నామని, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎఈబి పత్యేకాధికారి కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. ఇసుకను, మద్యం, పిడిఎస్బియ్యాన్ని అక్రమంగా తరలించినా, నాటు సారా తయారు చేసినా ఉపేక్షించేది లేదని, సమాచారాన్ని 6309898989కు అందించాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ బి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

ఈ దాడుల్లో ఎస్ ఈబి అధికారలుసంబంధిత పోలీసు స్టేషను అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సారిపల్లి గ్రామ సచివాలయంను సందర్శించిన

## జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు

### కోవిడ్ -19 నివారణకు తీసుకుంటున్న చర్యలపై పరిశీలన



పెందుర్తి : పెందుర్తి మండలం, సారిపల్లి గ్రామ సచివాలయం ను జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు సందర్శించారు. కోవిడ్ -19 నివారణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఏ. ఎన్. ఎమ్. లు, వైద్య సిబ్బంది తో మాట్లాడారు. ఇంటింటి సర్వే, వాలంటీర్ పనితీరు గూర్చి తెలుసుకున్నారు. సచివాలయం ఉద్యోగులకు కేటాయించిన విధులు, దరఖాస్తు లు స్వీకరణ వాటి పరిష్కారం నకు తీసుకుంటున్న చర్యలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్, మండల అబివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## నాడు - నేడు కార్యక్రమంలో

# 1372 పాఠశాలల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం : కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి



కాకినాడ : జిల్లాలో నాడు - నేడు కార్యక్రమం లో 1372 పాఠశాలల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ డి మురళీధర్రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కరప మండలంలో నాడు నేడు కార్యక్రమాలతోపాటు గ్రామ సచివాలయ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరప మండల పరిధిలో మొదటి విడతగా 26 పాఠశాలలను ఎంపిక చెయ్యడం జరిగింది అన్నారు. కరప, గొడ్డటిపాలెం గ్రామాలలో మనబడి పథకానికి ఎంపికైన స్కూళ్లను పరిశీలించారు. ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం పై అసహనం వ్యక్తం చేసారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. జూలై మొదటి వారం నాటికి వంద శాతం పనులు పూర్తి కావాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం నుంచి ప్రభుత్వమే ఇసుక అందుబాటులోకి తెస్తోంది కలెక్టర్ వెల్లడించారు. ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద శాతం పనులు పూర్తి చేయాలని, పాఠశాలలు తెరిచే మనబడి నాడు నేడు కార్యక్రమం పూర్తి కావాల్సిందేనని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రెండు గ్రామాలలోని పాఠశాలల సమగ్రంగా పరిశీలించారు. ఈ రెండు పాఠశాలలో ఏ పనులు చేపడుతున్నారు. కొత్త భవనాలు కడుతున్నారా, మరమ్మతులు, కరెంటు పనులు, భవనాలకు రంగులు వేయడం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కెబి కృష్ణవేణి, తాసిల్దార్ ఉదయ్ భాస్కర్, ఎండిఓ స్వప్న, ఆం ఐ మాచర రావు, విఆర్ఓ భద్రిరాజు చండీ, ఈవో ఆర్ డి బాలాజీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపలోని గ్రామ సచివాలయాన్ని కలక్టర్ పరిశీలించి, అక్కడ అందిస్తున్న పౌర సేవలు గురించి తెల్సుకున్నారు.

# పరిశ్రమలలో మిథనాల్ రసాయినాల వాడకముపై అవగాహనా సదస్సు




విశాఖపట్నం : నాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు పరిశ్రమలలో మిథనాల్ మరియు రసాయినాల వాడకముపై అవగాహనా సదస్సును రామ్కీ హబ్, విశాఖపట్నం వద్ద నిర్వహించారు. ఈ సదస్సుకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, విశాఖపట్నం అర్బన్ ప్రత్యేక అధికారి అజిత వేజెండ్ల, వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సులో పరవాడ, బీమిలి, గాజువాక, పెందుర్తి ప్రాంతాలకు చెందిన వివిధ ఫార్మా ఇండస్ట్రియలిస్టు 120 మంది పాల్గొన్నారు. ఎస్పి అజిత వేజెండ్ల సదస్సులో మాట్లాడుతూ మిథనాల్ మరియు రసాయినాల పై పాటించవలసిన జాగ్రత్తలు మరియు మిథనాల్ మరియు రసాయినాలు ఎట్టి పరిస్థితులలో బయటకు వెళ్ళకుండా, దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను తెలుపడం జరిగినది.

ఈ అవగాహనా సదస్సులో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు , అసిస్టెంట్ కమిషనర్ ఎమ్.భాస్కర రావు , సౌత్ ఏ.సి.పి జి.రామాంజనేయుల రెడ్డి , ఏ.ఇ.ఎస్ ఆర్.ప్రసాద రావు, ఇ.ఎస్ అన్నపూర్ణ గారు , ప్రెసిడెంట్ , ఫార్మా కంపెనీ అసోసియేషన్ సుబ్బారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుబజార్లలో కోవిడ్-19 నిబంధనలు అమలు చేయాలి

- ప్రజలు మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించాలి
- రైతుబజార్లలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు - సంయుక్త కలెక్టర్ వేణుగోపాలరెడ్డి





విశాఖపట్నం : ప్రభుత్వం నిబంధనలు సడలించిన ప్రస్తుత పరిస్థితులలో రైతుబజార్లలో కోవిడ్-19 నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సంయుక్త కలెక్టరు వేణుగోపాలరెడ్డి తెలిపారు. మంగళవారం మార్కెంటింగ్ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు బజార్లకు వచ్చే ప్రజలు మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలన్నారు. కంటైన్ మెంటు జోన్లలో మొబైల్ రైతుబజార్లద్వారా కూరగాయలు అందుబాటులో ఉంచాలన్నారు. శానిటేషను సక్రమంగా చేయాలన్నారు. రైతులకు షాపులు కేటాయింపులో నిబంధనలకు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. కూరగాయలరేట్ల పట్టికరైతు బజార్లలో తప్పక ప్రదర్శించాలని తెలిపారు. కొత్తరైతు బజార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. రైతుబజార్లలో అధికార్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగు శాఖ సహాయ సంచాలకులు ఎం .కాళేశ్వరరావు, ఉప సంచాలకులు ఎన్. శ్రీనివాసరావు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

# లాక్‌డౌన్ ఎత్తివేస్తాం.. ఆ శక్తి లేదు : ఇమ్రాన్ ఖాన్



- పేదలకు ఇంకెన్నాళ్లు డబ్బు ఇస్తాం?
- వైరస్‌తో కలిసి జీవించాలి
- అగ్రరాజ్యానికే తప్పలేదు
- పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్

ఇస్లామాబాద్: ప్రాణాంతక కరోనా వైరస్ కట్టడికై విధించిన లాక్‌డౌన్‌ను త్వరలోనే ఎత్తివేయనున్నట్లు పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ప్రకటించారు. లాక్‌డౌన్ మహమ్మారి వ్యాప్తిని అరికట్టలేదని.. ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడాలంటే ప్రజలంతా వైరస్‌తో కలిసి జీవించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ జాగ్రత్తగా ఉండకపోతే మీరే బాధపడాల్సి ఉంటుందంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఇక కరోనా సంక్షోభంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు నగదు బదిలీ చేశామని.. ఇకపై ఆ సహాయం ఎవరికీ అందించలేమని స్పష్టం చేశారు. కాగా పాకిస్లాన్‌లో ఇప్పటివరకు 72 వేలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. దాదాపు 1543 మంది మహమ్మారి బారిన పడి మరణించారు. ఈ నేపథ్యంలో లాక్‌డౌన్ నిబంధనలు పూర్తిగా ఎత్తివేసేందుకు సిద్ధపడ్డ ఇమ్రాన్ ఖాన్.. త్వరలోనే దేశ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. అయితే సినిమా థియేటర్లు, పాఠశాలలు మాత్రం మరికొన్ని రోజులు మూసి ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. లాక్‌డౌన్ కారణంగా ఆదాయం భారీగా పడిపోయింది. ఇకపై దాని ప్రభావాన్ని తట్టుకునే శక్తి పాకిస్తాన్‌కు లేదు. నిజమే లాక్‌డౌన్ పేదల పాలిట శాపంగా మారినందుకు బాధగానే ఉంది. కానీ వారిని పోషించేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించడం లేదు. అయినా ఇంకెన్నాళ్లని వాళ్లకు డబ్బులు ఇవ్వాలి. ఇంకో విషయం.. కరోనాకు వ్యాక్సిన్ వచ్చేంత వరకు అది వ్యాప్తి చెందుతూనే ఉంటుంది. కాబట్టి దాంతో కలిసి జీవించడం నేర్చుకోవాలి. అగ్రరాజ్యమైన అమెరికాలో దాదాపు లక్ష మంది వైరస్ బారిన పడి చనిపోయారు. అయినప్పటికీ లాక్‌డౌన్ పొడిగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందనే కారణంతో తిరిగి కార్యకలాపాలు ప్రారంభించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చు. లేదంటే దాని ఫలితాలు మీరే అనుభవిస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభించేందుకు సహకరించండిఅని విజ్ఞప్తి చేశారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో

# 12 మందికి కరోనా




హైదరాబాద్ : జీహెచ్ఎంసీ పరిధిలో రోజురోజుకూ కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల ఉస్మానియా వైద్య కళాశాలలో ఇద్దరు పీజీ డాక్టర్లకు కరోనా వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. స్థానిక వైద్యులు వారిని పరీక్షించి గాంధీ ఆసుపత్రికి తరలించారు. తాజాగా 12 మంది ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థులకు కరోనా పాజిటివ్‌గా తేలింది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం ఉస్మానియా మెడికల్ రీడింగ్ రూమ్‌ను మూసివేసింది. జూనియర్ డాక్టర్లకు కరోనా సోకడంతో కళాశాల మొత్తం శానిటైజింగ్ చేయించినట్లు ప్రిన్సిపల్ శశికళ తెలిపారు. మిగతా మెడికల్ కాలేజీ విద్యార్థులకు కరోనా టెస్టులు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుసంధానంగా ఉన్న 10 హాస్పిటల్స్ లోని వివిధ విభాగాల్లో జూనియర్ డాక్టర్లు పనిచేస్తున్నారు. కాగా తోటి స్నేహితులకు కరోనా సోకడంతో మిగతా విద్యార్థులంతా భయాందోళనకు గురవుతున్నారు.

# నిసర్గ తుపాను

## ఆ మూడు రాష్ట్రాల్లో హై అలర్ట్



ముంబై: అరేబియా సముద్రంలో ఏర్పడిన నిసర్గ తుపాను మహారాష్ట్ర, గుజరాత్, గోవా తీరాలపై విరుచుకుపడనుందనే భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో ఆ మూడు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించారు. ముంబైకి సమీపంలో ఈ తుపాను బుధవారం తీరం దాటే అవకాశముందని ఐఎండీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో తుపాను ప్రభావంపై మహారాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తుపాను పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాని హోమంత్రి తెలిపారు. కాగా, మహారాష్ట్ర, డయ్యూడామన్, గుజరాత్‌కు ఎన్డీఆర్ఎఫ్ బలగాలు చేరుకున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. శతాబ్దకాలంలో ముంబై మహానగరాన్ని తాకనున్న రెండో అతిపెద్ద తుపానుగా నిసర్గను పేర్కొంటున్నారు.

# భారతీయుడు-2లో పాయల్‌కు అవకాశం?



ఆర్ఎక్స్-100తో కుర్రకారు మనసు దోచుకున్న నటి పాయల్ రాజ్‌పుత్. తొలి సినిమాతోనే ఫుల్ క్రేజ్ సాధించిన ఈ నటికి ఊహించిన విధంగా ఆఫర్లు రావడం లేదు. వెంకీ మామ, డిస్కో రాజా వంటి భారీ చిత్రాల్లో నటించే అవకాశం వచ్చినప్పటికీ కెరీర్ పరంగా ఆమెకు ఏ మాత్రం ప్లస్ కాలేదు. అయితే ఈ అమ్మడికి ఊహించని అవకాశం లభించినట్లు ప్రచారం జరుగుతోంది. సౌతిండియా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో పాయల్‌కు నటించే అవకాశం వచ్చిందని సమాచారం. ప్రస్తుతం ఆయన కమల్‌హాసన్ కథానాయకుడిగా ఇండియన్ 2 చిత్రం రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో కాజల్, రకుల్ ప్రీత్ సింగ్, సిద్ధార్థ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడీ చిత్రంలో ప్రత్యేక గీతం కోసం పాయల్‌ను చిత్ర బృందం సంప్రదించిందని టాక్. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పాయల్‌కు అవకాశం వస్తే పెద్ద బ్రేక్ దొరికినట్లేనని, శంకర్ సినిమాలో కనిపిస్తే అటు నార్త్ ఇటు సౌత్‌లో ఫుల్ క్రేజ్ పెరుగుతుందని ఆమె అభిమానులు ఆశపడుతున్నారు. అయితే ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# పలాస జీడిపప్పుకు కరోనా ఎఫెక్ట్

- గతేడాది కంటే తగ్గిన గిరాకీ
- పేరుకుపోయిన నిల్వలు
- ఆందోళనలో వ్యాపారులు



శ్రీకాకుళం : కరోనా లాక్‌డౌన్‌లో జీడి పరిశ్రమలకు సడలింపులు ఇవ్వడంతో కార్మికులకు ఉపాధి లభిస్తోంది. అయితే వాటి ఉత్పత్తులకు మాత్రం గిరాకీ లేకపోవడంతో సంబంధిత యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీడి పప్పు ఉత్పత్తి ఎగుమతుల్లో జాతీయ స్థాయిలోనే పలాస జీడి పప్పు ప్రసిద్ధి పొందింది. కరోనా ప్రభావంతో దీనికి గతేడాది కన్నా ఈ ఏడాది గిరాకీ తగ్గింది. ఫలితంగా జీడి పప్పు నిల్వలు పేరుకుపోతున్నాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సంక్రాంతి తర్వాత నుంచి జీడి పప్పు ధరలు ఎక్కువగా పెరుగుతాయి. మార్చి నుంచి మే వరకు వివిధ శుభకార్యాలు, పండగలు, ఉత్సవాలు సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు జీడి పప్పు ఎగుమతి కావడం వల్ల ధరలు కూడా అందుకనుగుణంగా పెరుగుతూ వచ్చేవి.

# సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండిస్తున్న సమంత



పెళ్లికి ముందే మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సమంత పెళ్లి తర్వాత కూడా అదే బాటలో నడుస్తూ.. ఇటు కుటుంబం అటు సినీ ఇండస్ట్రీని ఏలుతున్నది. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే శ్యామ్ లాక్‌డౌన్‌లో కుటుంబంతో సంతోషంగా గడుపుతున్నది. దీంతో సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత అభిమానులకు కొంచెం దూరంగా ఉన్నది. ఇప్పుడు మరలా యాక్టివ్ అయింది. తన పెట్‌తో గడిపిన ఫొటోలతో పాటు చైతో కలిసి దిగిన ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. ఇటీవల సమంత తన వెజిటబుల్ గార్డన్‌ను అభిమానులకు పరిచయం చేసింది. అర్బన్ కిసాన్ వారితో కలిసి తన ఇంటి టెర్రస్ మీద వెజిటబుల్ గార్డెన్‌ను ఏర్పాటు చేసింది. మనం తినే కూరగాయలను మనమే ఎలాంటి కెమికల్స్ లేకుండా ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటాం. అందుకని లాక్‌డౌన్‌లో సమంత ఆర్గానిక్ పద్ధతిలో వెజిటబుల్స్ పండించడం నేర్చుకున్నది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది సమంత.

# జూన్ 8 నుండి పర్యాటక, ప్రైవేట్ హోటల్స్ కు కోవిడ్ సడలింపులు

## టూరిజంకు కొత్తపాలసీ, పర్యాటకులను ఆకట్టుకునేందుకు 13 జిల్లాల్లో ఉత్సవాలు

## రాష్ట్ర వ్యాప్తంగా 9 ప్రాంతాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు ● 13 జిల్లాల్లో క్రీడా పోటీలు

### రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడి



విశాఖపట్నం : జూన్ 8వ తేదీ నుండి పర్యాటక, ప్రైవేట్ హోటల్స్ కు కోవిడ్-19 సడలింపులు ఉంటాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజన సర్వీసులు, క్రీడలు, ఆర్కియాలజీ అండ్ మ్యూజియం శాఖల మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయిన సందర్భంగా తనకు కేటాయించిన శాఖలలో సాధించిన విజయాలపై సర్క్యూట్ హౌస్ లో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం 8వ తేదీ నుండి రాష్ట్రంలోని హోటళ్లు తెరువ బడతాయని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు రాష్ట్రంలో పలు పర్యాటక ప్రదేశాలలో సందర్శిన వారు 2018లో 195 మిలియన్లు ఉండగా 2019లో 236 మిలియన్లకు గణనీయంగా పెరుగుతూ 21 శాతం వృద్ధి నమోదైనది చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకట్టుకునేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉత్సవాలు నెలల వారీగ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రాష్ట్ర పర్యాటకాన్ని గూర్చి ఆయా రాష్ట్రాల్లో తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. ఎ.బి.పి. టూరిస్టు స్పాట్, కలకత్తా(28-30 ఏప్రిల్,2019), ఇండియా ఇంటర్నేషనల్ ట్రావల్ మార్ట్, బెంగుళూర్, (2-4 ఆగష్టు,2019), సఫారీ ఇండియా, న్యూఢిల్లీ(30 ఆగష్టు, 2019), తదితర రాష్ట్రాలకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ పర్యాటకం పై తెలియజేయడమైనదని పేర్కొన్నారు. ట్రావెల్ అండ్ టూరిజం ఫెయిర్, చెన్నై (24-26, జనవరి, 2020), భారత్, పర్వ్ ,న్యూఢిల్లీ (26-31 జనవరి, 2020), బిజినెస్ లగ్జరీ ట్రావెల్ మార్ట్, న్యూఢిల్లీ (31 జనవరి అండ్ 1 ఫిబ్రవరి,2020), తదితర రాష్ట్రాలకు వెళ్లి ఆయా రాష్ట్రాల పర్యాటకులను ఆకట్టుకోవడమైనదని చెప్పారు. అరేబియన్ ట్రావెల్ మార్ట్, దుబాయ్ (28 ఏప్రిల్ -1 మే, 2019), టూరిజం ఎక్స్ పో , జపాన్ (24-27 అక్టోబర్, 2019, ఫితుర్- స్పెయిన్ (22-26 జనవరి, 2020) అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకం గూర్చి తెలియజేసినట్లు పేర్కొన్నారు. గండికోట వద్ద 271 లక్షలతో నిర్మించిన అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమి నిర్మాణం పూర్తి చేసి పిపిపి ద్వారా నిర్వహించబడుతున్నదని తెలిపారు. పర్యాటక రంగంలో సమగ్రాభివృద్ధి కనబరచినందుకు అత్యుత్తమ పర్యాటక రాష్ట్రంగాను, అత్యుత్తమ టూరిజం ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్ గా విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఎంపిక కాబడి, పర్యాటక రంగంను ప్రోత్సపించుటు పర్యాటక ప్రాంతాల సమాచారంతో ఆంగ్లములో కరపత్రాలు ప్రచురించినందుకు భారత ప్రభుత్వ పర్యాటక శాఖ వారిచే ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడమైనదని, ఇతర రాష్ట్రాల నుండి పలు అవార్డులు అందుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో ఉన్న పర్యాటక హోటళ్లలో మౌళిక సదుపాయాలను మెరుగుపరచడానికి నెల్లూరులోని హరిత హోటల్, శ్రీశైలం వద్ద పరితా హోటల్, కర్నూలు వద్ద హరిత హోటల్, కడప వద్ద హరిత హోటల్, గండికోటలోని హరిత హోటల్, అరకు వద్ద హరిత హిల్ వ్యూ రిసార్ట్, అరకు వద్ద హరిత యాత్రినివాస్ వ్యాలీ రిసార్ట్, దిండిలోని హరిత హోటల్లలో 136 గదులు పునరుద్ధరించబడ్డాయని తెలిపారు. ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో డ్రైవ్ ఇన్ రెస్టారెంట్ల నిర్మాణం అరకు, ఎర్రమట్టి దిబ్బలు వద్ద 20 అక్టోబరు, 2019న ప్రారంభించినట్లు చెప్పారు. కోవిడ్ అనంతరం టూరిజం కొత్త పాలసీని రాష్ట్ర పభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. కృష్ణా జిల్లా విజయ వాడలో బాపు మ్యూజియంను 8 కోట్ల రూపా యలతో ఆదునీకరించి ప్రారంభించడమైదని, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు మ్యూజియంను 3 కోట్ల రూపాయలతో ఆదునీకరించడమైనదని, అనంతపురంలోని మ్యూజియంను 4 కోట్ల రూపాయలతో సివిల్ పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గుంటూరులో కొత్త శిల్పారామం పార్కు 5.42 కోట్ల రూపాయలతోను అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద 3.50 కోట్ల రూపాయలు, భారత ప్రభుత్వ వాటా కింద 1.92 కోట్లని, పనులు ఈ యేడాది సెప్టెంబరు నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ యేడాది జనవరి 10 నుండి 19 వరకు 59వ నో ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడమైనదని, వివిధ రేదాశ నుండి వచ్చిన భారతీయ సంతతి యువత ఫిజి, గయానా, మారిషస్, మయన్మార్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, సురినామ్, ట్రినిడాడ్ మరియు టొబాగో దేశాల నుండి యువత పాల్గొన్నట్లు చెప్పారు. రాబాయే తరాలకు భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలతో అత్యున్నత క్రీడల ప్రోత్సాహానికి మరియు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌళిక సదుపాయల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇందులో అనంతపురం జిల్లాలో పెనుగొండ, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**పర్యాటక శాఖ ద్వారా విశాఖ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు :**

జిల్లాలో 125 కి.మీ. సముద్ర తీరం ఉన్నదని, 19 ప్రముఖ తీర ప్రాంతములలో బీచ్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రాచీన భౌద్ధారామాలు, ప్రము పుణ్య క్షేత్రమైన సింహాచలం, ప్రముఖ పర్యాటక కేంద్రాలైన అరకు, బొర్రా గుహలు, లంబసింగి పర్యాటకులను ప్రపంచ వ్యాప్తంగా ఆకర్షిస్తున్నవని ఆయన వెల్లడించారు. ఎర్రమట్టి దిబ్బలు, యారాడ వద్ద 2 కోట్ల రూపాయలతో పర్యాటకులకు రెస్టారెంటు మరియు ఇత సౌకర్యాలు కల్పించడమైనదని చెప్పారు. లంబసింగి వద్ల 5 కోట్ల రూపాయలతో కాటేజీల నిర్మాణం జరుగుచున్నదని, భారత ప్రభుత్వ నిధులతో 7.32 కోట్ల రూపాయలతో ఋషికొండ వద్ద బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. 5.50 కోట్ల రూపాయలతో అరకు ట్రైబల్ హోట్ మరియు ఈట్ స్ట్రీట్, 2.2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగిలో రూ.2 కోట్లతో మ్యూజియం మరియు కృష్ణ దేవిపేటలో 50 లక్షలతో స్మృతి వనము అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయడమైనదని, పనలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో భీమిలి, విశాఖ, అరకు ఉత్సవాలను మెగా ఫెస్టివల్స్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. 2019వ సంవత్సరలో 1,06,702 మంది విదేశీ పర్యాటకులు, 2,91,26,401 స్వదేశీ పర్యాటకలు జిల్లాను సందర్శించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో టూరిజం ఆర్డి రామ్ ప్రసాద్, టి.ఐ.ఓ.పూర్ణిమా దేవి, డివిజనల్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## మూడు రోజులు పాటు శ్రీవారి దర్శనం ట్రయల్ రన్

తాడేపల్లి : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఈ నెల 8 నుంచి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్టు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు భౌతిక దూరం పాటిస్తూ టీటీడీ ఉద్యోగులు, స్థానికులను శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నట్టు చెప్పారు. ఆ తర్వాత అధికారుల సూచనల మేరకు శ్రీవారి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించనున్నట్టు వెల్లడించారు.

ప్రతి భక్తుడు శానిటైజేషన్ చేసుకోవడంతో పాటుగా, భౌతిక దూరం పాటించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో టికెట్స్ బుక్ చేసుకున్నవారికి కూడా శ్రీవారి దర్శనానికి అనుమతించ నున్నట్టు వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

వీరికి అలిపిరి వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలిపిరి వద్ద థర్మల్ స్క్రీనింగ్ తర్వాతనే భక్తులను తిరుమలకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. కరోనా నేపథ్యంలో తిరుమల శ్రీవారి పుష్కరిణిలో భక్తుల స్నానానికి అనమతి లేదన్నారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కరోనాపై కేంద్రం సూచించిన మార్గదర్శకాలు పాటించాలని కోరారు. కాగా, కరోనా లాక్‌డౌన్ కారణంగా రెండు నెలలకు పైగా మూతపడ్డ తిరుమల తిరుపతి దేవస్థానం తిరిగి తెరుచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఆరడుగుల భౌతిక దూరం పాటిస్తూ భక్తులకు దర్శనం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## భారత్ ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక
# రక్షణ సహకారం బలోపేతం



న్యూఢిల్లీ : రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఈ రోజు ఫ్రెంచ్ సాయుధ దళాల మంత్రి ఎంఎస్ ఫ్లోరెన్స్ పార్లీతో టెలిఫోన్ సంభాషణ జరిపారు. వారు కోవిడ్-19 పరిస్థితి, ప్రాంతీయ భద్రతతో సహా పరస్పర ఆందోళనకు సంబంధించిన విషయాలపై చర్చించారు. భారతదేశం, ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడానికి అంగీకరించారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో ఇరు దేశాల సాయుధ దళాల కృషిని ఇరువురు మంత్రులు ప్రశంసించారు. కోవిడ్-19 మహమ్మారి సవాళ్లు ఉన్నప్పటికీ, రాఫెల్ విమానాలను సకాలంలో అందజేయడానికి ఫ్రాన్స్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2020 నుండి 2022 వరకు హిందూ మహాసముద్ర నావికా సింపోజియం (ఐఓఎన్ఎస్) ఫ్రెంచ్ ఛైర్మన్‌షిప్‌ను రక్షణ మంత్రి ఆహ్వానించారు. 2018 నాటి హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత-ఫ్రాన్స్ జాయింట్ స్ట్రాటజిక్ విజన్ నెరవేర్చడానికి ఇరువురు మంత్రులు కలిసి పనిచేయడానికి అంగీకరించారు.

## పిడుగుపాటు బాధితులను
# ఆదుకుంటాం



కురుపాం : పిడుగుపాటుకు గురై మరణించిన వారి కుటుంబాలను ఆదుకుంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు . మంగళవారం మరువాడ, చినతోలు మందగూడ గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శిం చారు . బాధితులకు అండగా ఉంటామని ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

పిడుగుపాటుకు గురై మరణించిన వారికి వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు . అలాగే మరణించిన ఉపాధ్యాయుడు భూషణం భార్యకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో పాటు వైకాపా నాయకులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఉన్నారు .

## నిసర్గ ముంచుకొస్తోంది.. అప్రమత్తంగా ఉండండి : ప్రధాని

ముంబై: అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండగా, తుఫానుగా మారి తీరం వైపు దూసుకొస్తున్నది. ఈ తుఫానుకు ఐఎండీ అధికారులు నిసర్గ అని పేరుపెట్టారు. ఈ నిసర్గ తుఫాను బుధవారం రాత్రికల్లా మహారాష్ట్రలోని హరిహరేశ్వర్లో తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ తుఫాను కారణంగా ఏ ఒక్కరికి హాని జరుగవద్దని, అందరూ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని ట్వీట్ చేశారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కునేందుకు పశ్చిమ తీరం వెంబడి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని ప్రధాని తెలిపారు. ప్రజలు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక, చట్టవ్యతిరేక పాలనా సాగుతోంది



విశాఖ సిటీ : అధికార పార్టీ వారి పరిపాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మీ పాలన మా సూచన పేరుతో వైసీపీ అధికార పార్టీ మేధోమథనం జరుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడడా రమణి కుమారి తెలియజేసారు.

మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పక్షాన మీ పాలన మా సూచన పేరుతో కాంగ్రెస్ కమిటీ బహిరంగ లేఖను రాష్ట్ర పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ గారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఇందులో తొమ్మిది అంశాలను తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి జారీ చేయడం జరిగింది ఏక వ్యక్తి నియంతృత్వ పాలన ఈ రాష్ట్రంలో సాగుతోంది, రాజ్యాంగ వ్యతిరేక చట్టవ్యతిరేక పాలనా ఈ రాష్ట్రంలో సాగుతోంది, సంఖ్యా బలంతో వ్యవస్థను కూడా వస్తున్నారు.

ఏక వ్యక్తి నియంతృత్వ పాలన ఈ రాష్ట్రంలో సాగుతోంది రాజ్యాంగ వ్యతిరేక చట్టవ్యతిరేక పాలన ఈ రాష్ట్రంలో సాగుతోంది, సంఖ్యా బలంతో వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అది బేరం కాదు అని తెలియజేయటం జరుగుతుంది, రాజధాని మార్పు రాష్ట్రానికి చేటు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ నిధులు దారి మళ్లింపు, బడ్జెట్ లో ముఖ్యమైన రంగాలకు కేటాయింపులు ఎక్కువ నిధుల వినియోగం తక్కువ, టీడీపీ ని మించి ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది, 90% పైగా ఫెయిల్యూర్స్ కనిపిస్తు న్నాయి. అని చెప్పి ఈరోజు విశాఖపట్నంలో ఒక బహిరంగ లేఖను విడుదల చేయడం జరిగింది.

# కరోనా రోజుకు లక్షా 20 వేల పరీక్షలు



న్యూఢిల్లీ : కరోనా పరీక్షల సామర్థ్యాన్ని పెంచడానికి స్వదేశీ ప్లాట్‌ఫామ్‌లను వినియోగిస్తున్నట్టు ఐసీఎంఆర్ శాస్త్రవేత్త నివేదిత గుప్తా తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 681 ల్యాబొరేటరీలలో రోజుకు 1.2 లక్షల కరోనా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. అందులో 476 ప్రభుత్వ, 205 ప్రైవేటు లాబొరేటరీలు ఉన్నట్టు చెప్పారు. మంగళవారం కరోనాపై మీడియా సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ట్రూనాట్ స్క్రీనింగ్, నిర్ధారణ పరీక్షలు ధ్రువీకరించబడ్డాయని చెప్పారు. జిల్లాల్లో, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఈ సదుపాయం అందుబాటులోకి వస్తే.. టెస్ట్‌ల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అన్నారు.

**73 శాతం మందికి ఇతర ఆరోగ్య సమస్యలు.. : లవ్ అగర్వాల్**

దేశంలో ఇప్పటివరకు కరోనా నుంచి 95,527 మంది కోలుకున్నారని ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. భారత్‌లో కరోనా రికవరీ రేటు 48.07 శాతంగా ఉందన్నారు. కరోనాపై మీడియా సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కరోనా మరణాల రేటు 2.82 శాతంగా ఉందని వెల్లడించారు. ఇది ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. దేశంలో కరోనాతో మృతిచెందిన వారిలో 73 శాతం మందికి ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రాల వారీగా కరోనా కేసుల తీవ్రతపై విశ్లేషణ జరపాలని కేంద్ర ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు చెప్పారు.



## గడిచిన 24 గంటల్లో 40 మంది డిశ్చార్జి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 12,613 కరోనా పరీక్షలు నిర్వహించగా 82 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 40 మంది కరోనా నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. దీంతో ఇప్పటి వరకు డిశ్చార్జి అయిన వారి సంఖ్య 2209 చేరింది. కాగా సోమవారం ఒక్క మరణం కూడా సంభవించలేదు.

ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం కరోనాపై హెల్త్ బులిటెన్ విడుదల చేసింది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com